వ్యవస్థాపకులు

**కీ||శే|| మునుగంటి శ్రీరామమూర్తి**

గౌరవ సంపాదకులు

**డా|| శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి**

సంపాదకుడు

**మునుగంటి వెంకట్రావు**

**62వ సంవత్సరపు ప్రచురణ**

# గానకళ

సంగీత మాసపత్రిక

**అంతర్జాతీయ సంగీత మాసపత్రిక**

సంపుటి - 62 ఏప్రిల్ 2024 సంచిక - 11














62వ సంవత్సరపు ప్రచురణ

# గానకళ

సంగీత మాసపత్రిక

అంతర్జాతీయ సంగీత మాసపత్రిక

30-1-29, రంగయ్యనాయుడువీధి, కాకినాడ - 533001, సెల్ : 9441488721

సహాయ సంపాదకులు

**శ్రీ వాసా గోపీనాధరావు**
విశ్రాంత ప్రిన్సిపాల్, సంగీత నృత్యకళాశాల, హైదరాబాద్

**శ్రీ కె.వి. బ్రహ్మానందం**
విశ్రాంతాచార్యులు, ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల, విజయవాడ

**శ్రీ మండలీక సీతారాఘవరావు**, చెన్నై

**శ్రీ జయంతి సత్యనారాయణ శాస్త్రి**, కాకినాడ

సంపుటి - 62 | ఏప్రిల్ 2024 | సంచిక - 11

**సంపాదకవర్గం :**

శ్రీ ఆకెళ్ల మల్లికార్జునశర్మ
శ్రీ మల్లాది సూరిబాబు
శ్రీ పి.వి.ఎస్. శేషయ్యశాస్త్రి
డా॥ శ్రీమతి ద్వారం వి.జె.లక్ష్మి
డా॥ వైజర్సు బాలసుబ్రహ్మణ్యం
డా॥ ఎమ్. పురుషోత్తమాచార్య
శ్రీ కె.ఎస్.ఆర్. బాలకృష్ణ శాస్త్రి
శ్రీ జొన్నలగడ్డ సూర్య ఈశ్వర ప్రసాద్
శ్రీ విష్ణుభట్ల శ్రీరామ చంద్రమూర్తి
విజయనగరం కుమారి డి. వర్ధని
డా॥ ఆర్. మాధురి దేవి
శ్రీమతి బురిడి అనూరాధ పరుశురాం
శ్రీ ఎమ్. వి. సింహాచల శాస్త్రి భాగవతార్
శ్రీ ఇ.వి.కృష్ణమాచార్యులు

**సారధ్య సంఘం :**

శ్రీ ఎం.ఎస్. శ్రీనివాస్
శ్రీ ఎన్.వి. రమణ
శ్రీ బి. మారుతీ రఘురామ్
శ్రీ ఎమ్. అచ్యుత రామయ్య
డా॥ శ్రీమతి టి. సూర్యకాంతం
శ్రీమతి నూలి వెంకట లక్ష్మిదేవి, M.A.,M.A.,M.A.
శ్రీమతి వై. రమాప్రభ, M.A., (Music)
శ్రీమతి ఎస్. సుబ్బలక్ష్మి, M.A.,M.A.,M.A. (Music)
శ్రీమతి పి. రమాదేవి, హనుమకొండ
శ్రీమతి ప్రభల రాజేశ్వరి
శ్రీమతి ఎ. భారతీదేవి, గుంటూరు
శ్రీమతి ఎమ్.వై. శేషురాణి, గుంటూరు
కుమారి మండపాక నాగలక్ష్మి

## ఈ సంచికలో....

| | | | పేజీలలో |
|---|---|---|---|
| 1. | నా స్వగతం | - శ్రీ మల్లాది సూరిబాబు | 3 |
| 2. | 'సంగీత జగద్గురువు' త్యాగరాజస్వామి | - శ్రీ మోదుమూడి సుధాకర్ | 7 |
| 3. | ఎందరో మహానుభావులు - త్యాగరాజహృదయం | - శ్రీ ఆలమూరు విజయభాస్కర్ | 9 |
| 4. | సంగీతము - రసానుభవకారకములు | - శ్రీ ఆలమూరు విజయభాస్కర్ | 14 |
| 5. | మోక్ష నిక్షేప కీర్తనల కర్త మునిపల్లె సుబ్రహ్మణ్యకవివరిష్ఠులు | - శ్రీ వి.వి. కృష్ణారావు | 15 |
| 6. | వాణీ ప్రియతనూజ సుధారాణి | - గానకళ ప్రత్యేక ప్రతినిధి ఇంటర్వ్యూ | 19 |
| 7. | BHARAT RATNA Bhupen Hazarika | - Cdr G. Sriramarao, | 25 |
| 8. | Music Legacy Of Munuganti Family | - Yelamanchili M.N.S.V.Lakshmi | 27 |
| 9. | సంగీత సభల కార్యకలాపములు | - 'విహారి' | 31 |


## ముఖచిత్రం

1. విశాఖ మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో సత్కరింపబడిన సంగీత విదుషి శ్రీమతి భమిడిపాటి లలితామాధవ్.
2. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖ వారు సంగీతనాటక అకాడమీ అవార్డు గ్రహీత విదుషి శ్రీమతి మండ సుధారాణిని సత్కరిస్తున్న దృశ్యం.
3. సనాతనధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి శ్రీరామనవమి అవార్డను స్వీకరించిన ప్రముఖ భాగవతారులు శ్రీ ముప్పవరపు సింహాచలశాస్త్రి భాగవతార్.
4. సీనియర్ మృదంగ విద్వాంసులు శ్రీ కమలాకర్ గారికి జీవితకాల పురస్కారం అందిస్తున్న సరస్వతీ గానసభ అధ్యక్షులు, ప్రముఖ ఆడిటర్ శ్రీ కె.వి.ఎస్.ఆంజనేయమూర్తి గారు..
5. స్వరఝురి, విజయవాడ వారి నుండి ''సునాద సుధానిధి''బిరుదుతో సత్కరింపబడిన విద్వాన్ శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి.
6. గాయత్రి మహిళ సంగీత సన్మండలి గుంటూరు వారిచే సన్మానింపబడిన ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు శ్రీ పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్.

Email : ganakalamagazine@yahoo.co.in కు కళాకారులు, సంస్థలు వార్తలు, ఫోటోలు పంపవచ్చు.

**ganakala.in వెబ్ పేజీలో గానకళ పూర్వ సంచికలు, కొత్త సంచికలు చూడవచ్చు.**

# నా స్వగతం



మల్లాది సూరిబాబు

(గత సంచిక తరువాయి భాగం)

ఆంధ్రదేశంలో 'రేడియో' ఒకప్పుడు నిత్యావసరవస్తువు. భక్తిరంజనితోనే మేల్కొంటూ, యించుమించు పగలు చాలా గంటలసేపు రేడియో కార్యక్రమాలు వింటూనే పనిపాటల్లో మునిగిపోయేవారు – భోగవస్తువు కాస్తా నిత్యావసర వస్తువైయ్యింది. తమతో కూడా తీసుకుపోయేలా ఉండే టాన్సిస్టర్ లు బయలుదేరడంతో రేడియో శ్రోతలసంఖ్య విపరీతంగా అప్పట్లో పెరిగిపోయింది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ఉత్తరాలు వస్తూండేవి. రేడియోలో వినబడే ప్రసంగాలు, చాలా ఉపయోగకరంగా ఉండేలా, ఆకర్షణీయంగా చదివేలా ఒకటికి రెండుసార్లు చదివించిన తర్వాతనే ప్రసారం చేసేవారు. యాంత్రికంగా ఉండేవి కావు – యాంత్రికంగా చదివేవారూ కాదు. రేడియో కేంద్రంలో అనుభవజ్ఞులైన నటీనటులే నిలయ కళాకారులవ్వడంతో నాటికలైనా, నాటకాలైనా పరిణతి చెందిన స్థాయిలో పదిమందీ యిష్టపడి వినేలా ఉండేవి. ఆసక్తితో వినేవారు. సంగీత కార్యక్రమాలు సరేసరి. సంగీతానికి కొన్ని విలువలు, ప్రమాణాలు నిర్దేశించి, అర్హులైన గాయకులను మాత్రమేఎంపిక చేసేవారు.

ఎక్కడెక్కడో పాడుతూ ఎవార్డులూ రివార్డులూ సంపాదించుకున్న వారు సైతం, రేడియో ఆడిషన్ లో ఉత్తీర్ణులు కాలేక వెనుతిరిగిన వారూ లేకపోలేదు.

దీనికి ప్రధాన కారణం యింట్లో తంబురా శ్రుతితో పాడే అలవాటు లేకపోవడమే.

పారుపల్లి రామకృష్ణయ్య పంతులు శిష్యగణంలోని చాలామంది విజయవాడ రేడియో కేంద్రంలో నిలయవిద్వాంసులైన వారే. వారిలో అడుసుమల్లి కుటుంబయ్య గారొకరు.

తంబురా శ్రుతి చేయటంలో దిట్ట. సారణి, అనుసారణి పక్వంగా అనుసంధానం చేయకపోతే మంద్రం కలవదు.

ఈ మూడూ పక్వంగా వినబడకపోతే ఎంత గింజుకున్నా పంచమ శృతి కలవదు.

ఒకవేళ అన్ని శృతులూ బాగా కలిశాయను కుంటే ఒక్కసారి చేయి మారి మరొకరి చేతిలో పెట్టిన మరుక్షణం శృతి భేదం వచ్చేస్తుంది.

తంబురా శృతిలోని మాధుర్యం తెలిసినవారే చాలా అరుదు. తంబురా వాదనం ఒక ప్రత్యేకమైన కళ. తగిన శిక్షణఉన్నవారే దీనికి అర్హులు.

వెనకటి తరంలో పెద్ద పెద్ద విద్వాంసులు తమ శిష్యులకు ముందు తంబురా శృతి చేయటంలో, నిర్విరామంగా శృతి వేయటంలోనూ తర్ఫీదు నిచ్చేవారు. ఉభయుల సాధనా తంబురా శృతి తోనే సాగేది. ఖర్చుకోసం వెనకాడక, సంగీత కచేరీలకు తంబురా వేసేందుకు తమ శిష్యులను వెంట తీసుకునే వెళ్ళేవారు.

వేదిక పై విద్వాంసుల వెనుక తంబురావాద్యం ఎంతో హుందాగా, ఠీవిగాకనిపించడంతో బాటు, వినే శ్రోతలకూ, ఆ తంబురా నాదమూ పరమానందంగా వినిపిస్తూండేది.

ఏలూరులో త్యాగరాజ గానసభకు ఎంతో పేరుండేది. కంభంమెట్టు వెంకట సుబ్బారావు అనే ఒక చార్టర్డ్ ఎకౌంటెంట్, (మృదంగం కూడా వాయించేవారు) ఈసభను ఎంతో శ్రద్ధా భక్తులతో కొన్ని దశాబ్దాల పాటు నిర్వహించారు.

నాకు ఊహ తెలిసినప్పటి నుండే, అంటే 1958 నుండి 1968 వరకూ తంబురా యింట్లో శ్రుతి చేసి వాయించేవాడిని. మా నాన్నతో అందరం కూర్చుని పాడేవారం. మా యింట్లో ఎవరికీ అపశృతి దోషం లేదు.

కన్నడసేవా సంఘం విజయవాడలో, నిర్వహించిన పురందర దాసు కీర్తనల పోటీలో నాకు ప్రథమ బహుతిగా తంబురా లభించినది.

ఏలూరులో తంబురా వాద్యం తెలిసి వాయించగల కుటుంబం మాదే.

శ్రీమతులు యం.ఎల్. వసంతకుమారి, పట్టమ్మాళ్, రాధ జయలక్ష్మి, జి.యన్.బి., టి.ఆర్. మహాలింగం (ఫ్లూట్ మాలి) కె.వి. నారాయణ స్వామి, రామ్నాడ్ కృష్ణ మొదలైన ఎందరో విద్వాంసులకు నేను తంబురా సహకారమందించాను.

ఆ అనుభవం నాకు సంగీతాభ్యాసానికి మార్గం సుగమం చేసింది. శృతి జ్ఞానం పుట్టుకతోనే రావాలి. వోలేటి గారితో సంగీత శిక్షణకు రేడియో కేంద్రానికి అరగంట ముందుగా చేరుకుని తంబురా చక్కగా శృతిచేసి మ్యూజిక్ స్టూడియోలో వేస్తూంటే మొత్తం నాదం ఆవరించి నాకెంతో పరమానందంగా ఉండేది. వోలేటి గారు ఆశృతి వినగానే నవ్వుతూ సుఖానుభూతితో కూర్చునేవారు. ఒకటి కంటే తక్కువ శృతిలో పాడేందుకు యిష్టపడేవారు.

ఆ రోజుల్లో పేరున్న పెద్ద విద్వాసుంలు, తంబురా శృతికే ప్రాధాన్యతనిచ్చేవారు.

హార్మోనీ రీడ్ లతో తయారైన శృతి పెట్టెలు సాధారణంగా వీణ, వయోలిన్, వేణువు మొదలైన వాటికే పరిమితం.

విజయవాడ రేడియో కేంద్రంలో తంబురా శృతిని చక్కగా చేయడంలో ఎన్.సి.వి. జగన్నాధాచార్యులు, బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి, చల్లపల్లి కృష్ణమూర్తి, దత్తాడ పాండురంగరాజు, క్రొవ్విడి సీతారాం బాగా అనుభవజ్ఞులు. మీకు తెలుసా?

ప్రముఖ మృదంగ విద్వాంసుడు డాక్టర్

ఎల్లా వెంకటేశ్వరావు తంబురా శృతి చేయటంలో బహునేర్పరి. గాయకులకు తోడుగా పాటకు తంబురా శృతి మరింత హృద్యంగా ఉంటుంది. వేలాది సినిమా పాటలు పాడి జనహృదయాలలో సుస్థిరస్థానం సంపాదించుకున్న ఘంటసాల 'తంబురా'తోనే కనిపించడం విశేషం. ప్రత్యేక సన్నివేశాలలో తప్ప, సినీ రికార్డింగ్ లో ఎన్నో వాద్యాల మధ్య పాడే ఈ సినిమా పాటలకు తంబురా అవసరమూ కనిపించదు.

సినిమా పాటలకు, సంగీత గౌరవాన్ని సంపాదించి పెట్టిన ఘంటసాల వెంకటేశ్వర రావుకు తంబురా శృతి మాధుర్యంలోని మజా తెలుసుకాబట్టే కొన్ని ఫోటోలలో తంబురా తో ఠీవిగా కనిపించడం. మన అనుభవం దేశంలో సంగీతం కొందరికి ఉపాధి. మరి కొందరికి ఒక విలాసవస్తువు.

ఎన్నో ఉద్యోగాలున్నాయి. కానీ తంబురా వాద్యం కోసం ఒక ఉద్యోగాన్ని సృష్టించిన ఘనత రేడియోదే. పాటలోగానీ, వాద్యంలో గానీ బి. హై గ్రేడ్ ఉన్నవారిని తంబురా విద్వాంసుడిగా ఎంపికచేస్తారు.

తంబురా నాదం వినడమే ఒక యోగం. ఈ సుఖం అందరికీ లభించదు. తంబురా శృతిలో సూక్ష్మమైన నాదానుభూతిని గుర్తించటం కష్టం. ఆ సుఖం మరిగిన గాయకులకే తెలుసు.

బయటనుండి రేడియోలో పాడేందుకువచ్చే కర్ణాటక సంగీతం / లలిత సంగీతం విద్వాంసులు ఈ తంబురా విషయంలో చాలా అప్రమత్తంగా ఉండేవారు.

కొందరిని తంబురా వాదకులు మధ్య మధ్యలో అపశృతి అని హెచ్చరించేవారు. నిజానికి నా ఉద్యోగం ఎనౌన్సుమెంట్లు యివ్వడమే, అయినా ఎక్కువగా సంగీత పరమైన కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని. రేడియోలో పనిచేసే చాలామంది విద్వాంసులతో ప్రత్యక్షంగా మాట్లాడటం కద్దు. ఎన్నో సంగీత రూపకాలు చేశాను. ఎక్కువగా లలిత సంగీత కార్యక్రమాల్లో పాల్గొనేవాడిని.

నిలయ కళాకారులతో బాటు బయటనుండి కూడా వాద్య కళాకారులు వచ్చేవారు. నిజం చెప్పాలంటే, ఎలక్ట్రానిక్ వాద్యాలను రేడియోకు పరిచేయం చేయగలిగిన సాహసం నేనే చేశాను. 1980 ప్రాంతంలో అనుకుంటా.

వోలేటి గారు ఒక ఉగాదికి కొన్ని పాటలు చేశారు. శ్రీకాంతశర్మ రచయిత. నేనూ, పెమ్మరాజు సూర్యారావు, చదలవాడ కుసుమకుమారి ఈ పాటలు పాడాము.

విజయవాడ సువార్తవాణిలో సాల్మన్ రాజు కొడుకు ప్రవీణ్ చిన్నసైజు కీ బోర్డ్ తో ఓసారి స్టూడియోకు వచ్చి కలిశాడు. వోలేటి గురువుగారి అనుమతితో ఉగాది పాటలకు కీబోర్డ్ కోసం ఎంపిక చేశారు. క్రమంగా ఒక్కొక్క ఎలక్ట్రానిక్ వాయద్యం ఉపయోగించే వెసులుబాటు సుగమమయ్యింది.

ఎలక్ట్రిక్ గిటార్, కీబోర్డ్, వంటివి, నిలయ విద్వాంసుల మధ్యకు వచ్చి చేరటం, కొందరు విద్వాంసులు యిష్టపడేవారు కాదు.

మరికొందరు లలితసంగీతం డ్యూటీలు తప్పించుకునేవారు. పైగా ఈ ఎలక్ట్రానిక్ వాద్యాలు ఒకొక్కప్పుడు శృతిలో ఉండేవికావు. తెలియకుండానే తెగబడి వాయించే ప్రయత్నం చేయటం కూడా విద్వాంసులకు యిష్టం ఉండేదికాదు. తంబురా శృతి కమ్మగా చేసి వాయించటంలో నిష్ణాతుడైన అడుసుమిల్లి కుటుంబయ్యగారి కంఠస్వరం గంభీరంగా ఉండేది.

సాయంత్రం సమయాలలో తెలుగు వార్తలకు ముందు వ్యవసాయ ఉత్పత్తులపై అమ్మకం దార్లకు లభించే మార్కెట్ ధరల సమీక్ష శృతి మెత్తగా చదివి వినిపించేవారు.

ఈ మార్కెట్ ధరలు శ్రోతలు ఎంతో యిష్టంగా వినడం నేనెరుగుదును. ఆయన పదవీ విరమణ చేసిన తర్వాత డ్యూటీ ఎనౌన్సర్లే చదివేవారు.

ఒక బ్రిటీష్ అధికారి పున్నమ్మతోటలో విశాలమైన ప్రాంగణంలో పచ్చని చెట్ల మధ్య కట్టిన గెస్టహౌస్ లో నివాసముండే స్థలంలోనే 1948 లో విజయవాడ రేడియో కేంద్రం ఆవిర్భవించింది.

వైవిధ్య భరితమైన కార్యక్రమాలతో వినసొంపైన సంగీతంతో, ఎందరెందరో వాగ్గేయకారుల కీర్తనల గానంతో పసందైన నాటకాలతో ఆసక్తికరమైన సంభాషణలతో ఆనాటిరేడియో కార్యక్రమాలన్నీ శ్రోతలకు చేరువై చిరస్థాయిగా మనసులో నిల్చిపోయినవే. ఆకాశవాణికి దశా, దిశా నిర్దేశించటంలో నాకు తెలిసిన అయ్యగారి వీరభద్రరావు, యస్.ఎన్. మూర్తి, ఆచంట జానకీ రాం, బాలాంత్రపు రజనీ కాంతరావు మొదలైన వారు అత్యంత ప్రముఖులు.

ఈనాటికీ వారు ఏర్పరచిన ప్రణాలికనే అనుసరిస్తూ కార్యక్రమాలు కొనసాగుతూ ఉన్నాయి.

అదంతా గత వైభవం. ఆదివారాల్లో ఉదయం భక్తిరంజనిలో ఓ అధ్యాత్మ రామాయణ కీర్తన విధిగా వినబడేది. సెక్యులర్ వ్యవస్థకదా? క్రమంగా యితర మతాల ప్రార్థనలు, పాటలు భక్తిరంజనిలో ప్రవేశించాయి.

సంప్రదాయ సంగీతంలోని, విలువలు పాటిస్తూ సంగీత విద్వాంసులెందరో ఈ భక్తి రంజని కార్యక్రమాన్ని ఉన్నతస్థాయిలో నిలెబట్టారు.

యితర రేడియో కేంద్రాలకు మార్గదర్శనం చేసిన కార్యక్రమం ''భక్తిరంజని''. వోలేటి వెంకటేశ్వర్లు, బాలమురళీకృష్ణ, సంధ్యావందనం శ్రీనివాసరావు, నేదునూరి కృష్ణమూర్తి, కుమారి శ్రీరంగం గోపాల రత్నం, వింజమూరి లక్ష్మి, నూకల చిన సత్యనారాయణ, ములుకుట్ల సదాశివశాస్త్రి మొదలైన దిగ్గజాలనతగిన విద్వాంసులతో రికార్డింగ్ సౌకర్యాలు అరకొరగా ఉండే రోజుల్లో చేసిన కొన్ని కార్యక్రమాలు యిప్పటికీ చెక్కు చెదరకుండా ప్రసారం కావటం శ్రోతల అదృష్టమే.

(సశేషం)

సుధాతరంగము

# 'సంగీత జగద్గురువు' త్యాగరాజస్వామి



- మోదుమూడి సుధాకర్
9885183988. విజయవాడ




త్యాగరాజస్వామి కేవలం భక్తితో కృతులు రచించి, గానంతో తృప్తిపడలేదు. తాను ఉపాసించి, దైవ సాక్షాత్కారాన్ని పొంది, తరించిన సంగీత విద్యను ఎంతోమందికి పాత్రతనెరిగి దానంచేసి, 'సద్గురువు'గా కీర్తినొందారు.

వారి శిష్య సంతతీ వారి బాటలోనే నడిచింది. విద్యార్థులకు సంగీతవిద్య బోధించడంతో పాటు ఆ విద్యపట్ల అపార గౌరవం, ఆరాధనాభావం కలిగించడం కూడా సద్గురువులైన 'గాయకసార్వభౌమ' పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి లక్ష్యంగా ఉండేవి.

పంతులుగారి శిష్యులలో ముఖ్యులైన గాత్ర విద్వాన్ చిలకలపూడి వేంకటేశ్వర శర్మగారు సంస్కృత పండితులు. వృత్తిరీత్యా అధ్యాపకులైన వీరికి, సంగీతం పట్ల, గురువుగారి పట్ల అపారమైన భక్తిశ్రద్ధలు ఉండేవి.

కళ్ళజోడుతో, నుదుటిపై విభూతి రేఖలతో, సన్నగా, పొడవుగా ఉండి, పంచె, కోటు వేసుకొని, మెడలో ఉత్తరీయం ధరించి, చేతిలో గొడుగు పట్టుకొని, నడచివెడుతూ బెజవాడ పౌరులకు దర్శనమిచ్చేవారు. ఎప్పుడూ సంగీత సాధన మాత్రం వదిలేవారుకాదు. తనలోతను పాడుకుంటూ ఎంతదూరమైనా నడిచివెళ్లిపోతూ ఉండేవారు. కొన్ని సందర్భాలలో స్వరకల్పన పాడుకుంటూ, రోడ్డుమధ్యలో ఆగిపోయి, నిలబడి, తాళానికి తను అనుకొన్న ముక్తాయింపు వచ్చేదాకా కదిలేవారుకాదు. అది నడిరోడ్డుకావటంతో, కొంతసేపటికి ట్రాఫిక్ కు అంతరాయం కలిగేది. వచ్చేపోయే వాహనాలు కొట్టే హారన్ కూడా ఆయనకు వినిపించేది కాదు.అంతగా ఆయన సాధనలో మునిగిపోయేవారు.

అంతేకాదు; శర్మగారు పాటకచేరీ చేసేటప్పుడు చూసితీరవలసిందే.. కచేరీలో మొదటి అంశం కాగానే పైకోటు తీసివేసేవారు. రెండవ అంశం పూర్తికాగానే ఉత్తరీయం, మూడవ అంశం తరువాత కట్టుకొన్న చొక్కా కూడా తీసి, నడుముకు కట్టుకొనేవారు. ఇవన్నీ, సంగీతంపై వారికిగల అంకితభావంతో అందులో లీనమై, అప్రయత్నంగా చేసే పనులు..!

శర్మగారు, సంస్కృతాంధ్ర భాషలలో మంచి పండితులు. వీరిగురువులైన పంతులుగారు, తన శిష్యుడని సంకోచించక, సాహిత్యపరంగా ఎన్నో విషయాలను వీరిని అడిగి తెలుకొనేవారు. శర్మగారికి ముత్తుస్వామి దీక్షితుల కృతులంటే ఎక్కువ మక్కువ. “దీక్షిత కృతి మంజూష” అనే గ్రంథాన్ని రచించి, వారిపై తన భక్తిని చాటుకున్నారు.

ఈ సందర్భంలో నా స్వవిషయం ఒకటి చెప్పుకోవడం అప్రస్తుతం కాదనుకుంటాను. నా సంగీత సాధన కూడా ఎక్కువ భాగం బెజవాడ రోడ్లమీదే సాగింది. మా గురువుగారైన అన్నవరపు రామస్వామిగారు సూర్యారావుపేటలో ఉంటారు. సంగీత పాఠానికి వారింటికి వెళ్ళటానికి, తిరిగి గాంధీనగరంలోని మాఇంటికి రావటానికి కాలినడకనే ఇష్టపడేవాణ్ణి. ఆ రెండుమైళ్ళ దారిలో ఆరోజు చెప్పిన కొత్తపాఠం వల్లెవేసేవాణ్ణి. ఇలా ప్రారంభమైన నడక, నా సంగీత సాధనకు ఒక సాధనంగా మారింది. ఎన్నో నడక కచేరీలు చేశాను నేను.

ఇంట్లో కూర్చొని, సాధన చేసిన దానికన్నా, నడుస్తూ పాడుకుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. ఎన్నో అద్భుతమైన కొత్త సంగతులు వస్తాయి. ఒక్కొక్కసారి శంకరాభరణం లాంటి ఘన రాగం అందుకొని, విస్తరించి ఆలాపనచేస్తూ, నడిచేవాణ్ణి. అది పూర్తి అయ్యేసరికి చూసుకుంటే, ఊరిపొలిమేరల్లో ఉండేవాణ్ణి. అక్కడినుండి ఇక నడవలేక, సిటీబస్సులో ఇంటికి తిరిగివచ్చిన సందర్భాలనేకం!

అలా నాలో నేనే పాడుకుంటూ వెళ్తుంటే కొంతమంది నవ్వుకునేవారు. కొంతమంది ఎదురై, పలకరించినా బదులివ్వలేదని కోపగించుకొనేవారు.

ఒక పాటకి బాణికట్టాలంటే, పాట సాహిత్యం ఒక కాగితంపై వ్రాసుకొని, మధ్యమధ్యలో దాన్ని చూసుకుంటూ, సన్నగా పాడుకుంటూ వెళ్తుంటే బాణి దాని అంతట అదే నాకు స్ఫురిస్తుంది.

నడక ఆరోగ్యానికీ మంచిదే కనుక, ఎవరేమనుకొన్నా, నావరకూ అది ఉభయతారకంగా పనిచేస్తుంది...ఈ విషయంలో చిలకలపూడి వేంకటేశ్వరశర్మగారే నాకు స్ఫూర్తి ప్రదాత!..

# ఎందరో మహానుభావులు - త్యాగరాజహృదయం



- ఆలమూరు విజయభాస్కర్

**ఉపోద్ఘాతము:**

త్యాగరాజస్వామి వాగ్గేయకార శిరోమణి. ఆయన తన జీవితకాలంలో తనగురించి, ఈలోకము గురించి, తన ఇష్టదైవమైన రాముని ఉద్దేశించి తనలో కలిగిన అనేక భావములను పలు కీర్తనలలో పొందుపరచారు. నేడు సంగీతం నేర్చుకున్న చాలామంది కర్ణాటకసంగీతవిద్వాంసులు ఆకీర్తనలు గానంచేస్తూ వాటిలోని సంగీతసౌందర్యాన్ని తాము భావిస్తూ, శ్రోతలకు అనుపమానమైన రసానుభవము కలిగిస్తున్నారనడంలో సందేహము లేదు. కానీ, ఈ విద్వాంసులందరూ త్యాగరాజ కీర్తనలలోని సాహిత్యమునుకానీ అందులోనున్న త్యాగరాజ హృదయ భావాన్ని కానీ తాము అనుభవించగలుగుతున్నారా? రసికులకు పంచ గలుగుతున్నారా?

ఒక రసికునిగా ఈ విషయాన్ని పరిశీలిస్తే,....... సాహిత్యము యొక్క అర్థమును తెలుసుకొని పాడేవారు కొంతమంది విద్వాంసులు ఉన్నారు. కానీ, త్యాగరాజ హృదయభావాన్ని తమగానంలో రసికులహృదయాలకుచేర్చే కళాకారులు చాలా అరుదుగా కనబడతారు.

**ఎందరో మహానుభావులు:**

'ఎందరో మహానుభావులు అందరికీ వందనములు' త్యాగరాజ పంచరత్నములలో అత్యంత సుందరమైనది. ఈ కీర్తన సాహిత్యంలో ఒక విశేషమైన భావుకత ఉంది. అది తెలుసుకున్ననాడు, మనము ఆ కీర్తనయొక్క సంగీత సాహిత్య సౌరభాలను రెండింటినీ కలిపి ఆస్వాదించి తద్వారా, త్యాగరాజ హృదయభావాన్ని దర్శించి,..... ఒక అద్భుతమైన రసానుభవము పొందగలము.

మరి ఆ కీర్తన సాహిత్యం యొక్క విశిష్టత ఏమిటి?....

ఈ కీర్తనలో త్యాగరాజస్వామి తన ప్రపంచంలోని వ్యక్తులను వారివారి గుణములను అనుసరించి, వర్గీకరించి, వారి గొప్పతనమును కొనియాడాడు. అయితే త్యాగరాజ ప్రపంచములోని వ్యక్తులకు ఎటువంటి గుణములు ఉంటాయి?

**అవి :**

సంగీత ప్రియత్వము, సంగీతజ్ఞానము, జ్ఞానము, భక్తి, పురాకృతపుణ్యము, లోకోపకారప్రియత్వము, భగవంతునిపై ప్రేమ.

అయితే అందరు వ్యక్తులలో ఈ గుణములన్నీ ఉండవు. వీటన్నిటినిగురించి ఈకీర్తనలో వివరిస్తారు త్యాగరాజస్వామి.

**ప) ఎందరో మహానుభావులు -**
**అందరికీ వందనములు || ఎందరో**

ప్రపంచములో జన్మించిన మహానుభావు లందరికీ త్యాగరాజస్వామి సవినయముగా వందనములు చేస్తున్నారు

**అ.ప) చందురువర్ణుని యందచందమును -**
**హృదయారవిందమునజూచి**
**బ్రహ్మానందమనుభవించువారు || ఎందరో**

ఇక్కడ త్యాగరాజస్వామి ఎవరు మహానుభావులో చెపుతున్నారు. ఎవరైతే భగవంతుని, చూడాలని కోరుకుంటున్నారో, చూడగలుగుతున్నారో, ఇంతకుముందు చూశారో ..... వారు మహానుభావులు. అయితే భగవంతుని దర్శించడానికి మానవుడు అనేక స్థాయిలను దాటాలి. వాటిని త్యాగరాజస్వామి క్రింద వివరిస్తున్నారు.

**1. సామగానలోలమనసిజలావణ్య**
**ధన్యమూర్ధన్యులు || ఎందరో**

ఈ చరణం పాడేటప్పుడు సాధారణంగా అందరూ 'సామగానలోల' అని 'మనసిజలావణ్య' అని పాడతారు. దాని అర్థంకూడా సామగానలోల అంటే 'సామగానలోలుడైన భగవంతుడని మనసిజ లావణ్య' అంటే మన్మథునితో సమానమైన సౌందర్యము కలవాడని వివరిస్తారు. కాని త్యాగరాజస్వామి భావం అది కాదు. ఈ చరణంలో ఆయన భగవంతుని దర్శించడానికి మానవునికి కావలసిన మొట్టమొదటి గుణాన్ని సూచించారు.

దానిని భావించడానికి మనం సాహిత్యాన్ని బాగా అర్థంచేసుకోవాలి. ఇక్కడ 'సామగానలోల', 'మనసిజలావణ్య' విడివిడి పదములు కావు.

అది అంతా ఒకే సమాసము.

'సామగానలోలమనసిజలావణ్య' – అంటే సామగానానికిలోలమైన మనసులో జన్మించిన లావణ్యం అని అర్థం. ఇటువంటి హృదయలావణ్యంగల మానవులు ధన్యులు అని ఆయన భావించారు. అంటే త్యాగరాజస్వామి దృష్టిలో భగవద్దర్శనానికి కావలసిన మొట్టమొదటి గుణం – మనసును వశంచేసుకోవడం. మనసును వశంచేసుకుంటేగాని భగవంతునివైపు వెళ్ళే మార్గం కనబడదు. మనసును వశంచేసుకోవడానికి జపము, తపము వంటి సాధనములున్నాయి. అయితే ఇవన్నీ క్లిష్టమైన సాధనాలు. సంగీతము మనసును వశంచేసుకోవడానికి అన్నింటికన్నా సులభతరమైన సాధనం. అందుచేత సంగీతలోలమైన మనస్సు కల మానవులు ముక్తిమార్గమున ఒకమెట్టు ఎక్కినట్టే అని త్యాగరాజస్వామి భావము.

**2. మానసవనచర వరసంచారము నిలిపి మూర్తి**
**బాగుగ పొడగనేవారు || ఎందరో**

ఈచరణంలో త్యాగరాజస్వామి సంగీతంచేత

మనసు పరవశించగా పరవశించగా.. ఏమవుతుందో వివరిస్తున్నారు. మానవుని మనసు కోతిలాగ సంచరించడం మానడంచేత అతడు భగవంతునియందు తన మనసుని లగ్నంచేయడం మొదలుపెడతాడు. ఈ దశలో మానవునికి భగవంతుని పూర్తిగాచూడడం సాధ్యంకాదు. కేవలం భగవంతుని నీడ(పొడ)ను దర్శించడం సాధ్యమౌతుంది. ఇది కూడా ఒక మహద్భాగ్యమే. అందుచేత ఈ దశకు చేరుకున్న మహానుభావులకు త్యాగరాజస్వామి నమస్కరిస్తున్నారు.

**3. సరగున పాదములకు స్వాంతమను**
**సరోజమును సమర్పణము సేయువారు**

**|| ఎందరో**

ఈచరణంలో త్యాగరాజస్వామి భగవంతుని నీడయందు మనసుని లగ్నం చేయడంవలన.. ఏమవుతుందో వివరిస్తున్నారు. ఛాయామాత్రంగా కనపడే భగవంతుని చూసిచూసి... మానవునికి తన మనస్సును, అహంకారాన్ని భగవంతునికి సమర్పించాలనేకోరిక కలుగుతుంది. దీనివలన అహంకారం నశిస్తుంది. భగవద్దర్శనానికి ఇది ఒక ముఖ్యమైన మెట్టు

**4. పతితపావనుడనే పరాత్పరునిగురించి**
**పరమార్థమగు నిజమార్గముతోను**
**పాడుచును సల్లాపముతో స్వరలయాది**
**రాగములు తెలియువారు || ఎందరో**

మొదటి మూడు చరణాలలో త్యాగరాజస్వామి కేవలం సంగీతం వినే మహానుభావులగురించి వివరించారు. ఈచరణంలో త్యాగరాజస్వామి సంగీతం పాడే మహానుభావుల గురించి వివరిస్తున్నారు. వీరికి స్వరరాగలయాది విషయములు తెలిసియుండాలి. నిజమార్గము సంగీతమైయుండాలి. పరాత్పరుని చేరుకొనడమే లక్ష్యమైయుండాలి. నేడు కీర్తి కనకములనే తమ సంగీతలక్ష్యముగా భావించే దుర్మార్గచరులను అనేకులను మనం చూస్తున్నాం. అటువంటివారినిగాక, పరమార్ధసాధనమే లక్ష్యముగాగల గాయకులను త్యాగరాజస్వామి మహానుభావులని కీర్తించారు.

**5. హరిగుణమణిమయ సరములు గళమున**
**శోభిల్లు భక్తకోటులిలలో తెలివితో**
**చెలిమితో కరుణగల్గి జగమెల్లను**
**సుధాదృష్టిచే బ్రోచువారు || ఎందరో**

పై చరణంలో త్యాగరాజస్వామి కేవలం సంగీతం పాడే మహానుభావులగురించి వివరించారు. ఈచరణంలో త్యాగరాజస్వామి సంగీతం పాడే ఇంకా గొప్ప మహానుభావులగురించి వివరిస్తున్నారు.

ఎవరైతే నిరంతరం తమ గానముతో భగవంతుని ధ్యానిస్తూ తమ సమయమంతా గడుపుతారో వారు నిరవధియైన గొప్ప ఆనందాన్ని యెల్లప్పుడూ అనుభవిస్తుంటారు. అట్టి ఆనందానుభవము గలవారికి కామక్రోధాదులు నశించి లోకముయెడ, లోకులయెడ ప్రేమ కలుగుతుంది. ఆ ప్రేమతో వారు

తమ ఆనందాన్ని లోకులకు పంచాలని అనుకుంటారు. ఆ సన్మార్గమును, ఆనందమార్గమును ప్రజలకు చూపాలనుకుంటారు. దానికై వీరు తమకంటే పెద్దలవద్ద తెలివితో నేర్చుకున్నవిషయలను తమతోటివారికి స్నేహభావముతోను, తమకంటే క్రిందివారికి కరుణతోను అందిస్తారు ఆవిధంగా జగమెల్లను సుధాదృష్టితో బ్రోచేవారు ఈ మహానుభావులు. ఇట్టివారికి భగవంతుని స్వరూపమును దర్శించే అర్హత కలుగుతుంది.

6. **హొయలుమీర నడలుగల్గు సరసుని సదా**
**కనుల జూచుచు పులకశరీరులై**
**ఆనందపయోధి నిమగ్నులై ముదంబునను**
**యశము గలవారు ||ఎందరో**

ఈ చరణంలో త్యాగరాజస్వామి తమ తొలి జన్మములలో భగవంతుని దర్శించే అర్హత పొందినవారిగురించి... ఈజన్మమునందు వారు పొందే ఆనందాన్ని వివరిస్తున్నారు. ఈ జన్మములో ఈ మహానుభావులు భగవంతుని ప్రత్యక్షముగా చూడగలుగుతారు. భగవంతుని వివిధ అవతారములలో వీరు ఆయనకు తల్లిదండ్రులుగా స్నేహితులుగా ఆయనను లాలించి, ఆయనతో ఆటలాడి తపోధనులకు కూడా అందని ఆనందాన్ని పొందుతారు. అయితే వీరికి తమతో ఆటలాడేది భగవంతుడని తెలియదు. వీరు జ్ఞానులు కారు. యశోద, దశరథుడు, కౌసల్య, కుచేలుడు, సుగ్రీవుడు వంటివారు ఈకోవకుచెందిన మహానుభావులు. వీరిని తలుచుకొని త్యాగరాజస్వామి 'తపమేమి చేసినో' అని అసూయకూడా వ్యక్తంచేశారు. కానీ వీరికి భగవంతుని నిజరూపదర్శనం కలుగలేదు.

7. **పరమభాగవతమౌనివర శశి**
**విభాకర సనక సనందన**
**దిగీశ సుర కింపురుష కనకకశిపుసుత**
**నారద తుంబురు పవనసూను**
**బాలచంద్రధర శుక సరోజభవ**
**భూసురవరులు పరమపావనులు ఘనులు**
**శాశ్వతులు కమలభవసుఖము**
**సదానుభవులు గాక ||ఎందరో**

ఈ చరణంలో త్యాగరాజస్వామి తమ భక్తి, జ్ఞానములద్వారా సర్వోత్తమమైన అర్హతను సాధించి నిరంతరమూ భగవంతుని నిజరూపదర్శనము చేయుచూ శాశ్వతమైన బ్రహ్మానందానుభవము సాధించిన ఎందరో మహానుభావులకు నమస్కరిస్తున్నారు.

ఈ స్థితిని చేరుకోవడం త్యాగరాజస్వామి లక్ష్యం. ఈ స్థితిని చేరుకోవడమే సర్వమానవాళికి లక్ష్యం. దీనికై మానవులకు నిజమైన జ్ఞానమైనా ఉండాలి. లేదా భగవంతునియెడ అచంచలమైన విశ్వాసమైనా ఉండాలి.

8. **నీ మేను నామ వైభవమ్ములను**
**నీ పరాక్రమధైర్యముల శాంతమానసము**
**నీవులను వచనసత్యమును రఘువర**
**నీయెడ సద్భక్తియు జనించకను**

**దుర్మతములను కల్లజేసినట్టి**

**నీమదినెరింగి సంతతంబునను**

**గుణభజనానంద కీర్తనము సేయువారు**

**॥ఎందరో**

ఈ చరణంలో త్యాగరాజస్వామి భగవంతుని గురించి జ్ఞానము లేకపోయిననూ, అచంచలమైన విశ్వాసముగల మహానుభావులకు నమస్కరిస్తున్నారు. ఈ మహానుభావులు భగవంతునిగురించి, ఆయన రూపగుణవిశేషములగురించి జ్ఞానులుచెప్పగా విని, నమ్మి, మరి ఏ ఇతర నాస్తికవాదములను నమ్మక ఎల్లప్పుడు నీ గుణభజనచేయుచూ అద్భుతానందము పొందుతూ ఉంటారు. వీరందరూ భజనమార్గములో భగవంతుని చేరగలరు

**9.** **భాగవత రామాయణ గీతాది**

**శృతిశాస్త్రపురాణపు మర్మములన్**

**శివాది షణ్మతముల గూఢములన్**

**ముప్పది ముక్కోటి**

**సురాంతరంగముల భావమ్ములనెరిగి**

**భావరాగలయాది సౌఖ్యముచే**

**చిరాయువు గలిగి నిరవధి సుఖాత్ములై**

**త్యాగరాజాత్ములైనవారు ॥ఎందరో**

ఈ చరణంలో త్యాగరాజస్వామి జ్ఞానమార్గములో భగవంతుని చేరు మహానుభావులకు నమస్కరిస్తున్నారు. వీరు వేద శాస్త్ర పురాణముల మర్మములు, లేదా అన్నిమతములలో దాగియున్న సత్యమును తెలిసినవారైయుంటారు. లేదా సురభూసురహృదయభావములు ఎరిగినవారై యుంటారు లేదా సంగీతమునందు భావ రాగ లయ రహస్యములను తెలిసివారైయుంటారు. వీటిలో ఏ ఒక్కటి తెలిసిననూ తద్వారా నిరంతరము అద్భుతానందానుభవము కలవారైయుంటారు.

**10.** **ప్రేమ ముప్పిరిగొనువేళ**

**నామమును దలచేవారు**

**రామభక్తుడైన త్యాగరాజనుతుని**

**నిజదాసులైనవారు ॥ఎందరో**

పై చరణములో చెప్పబడిన మహానుభావులను తలిస్తే, మనవంటి సామాన్య మానవులకు వారిమార్గము దుస్సాధ్యముగా కనబడుతుంది. దానితో మనలను ఒక నిస్పృహ ఆవరిస్తుంది.

అందుకే త్యాగరాజస్వామి మనవంటి సామాన్యులకోసం సులభమైన మార్గం చూపిస్తున్నారు.

కేవలము భగవంతునియెడ మనస్సునిండా ప్రేమను నింపుకొని ఆయన నామము తలచేవారందరూ భగవంతుని చేరగలరని సూచిస్తూ, అటువంటి గాఢమైన ప్రేమతో రామనామము తలచే రామదాసులను మహానుభావులుగా భావించి త్యాగరాజస్వామి వారికి వందనమొనరిస్తున్నారు.

ఈ కీర్తనలో త్యాగరాజస్వామి, ఎందరో మహానుభావులకు నమస్కరిస్తూ, నావంటి సామాన్యమానవులకు మార్గనిర్దేశం చేశారు. అందుకే ఈ కీర్తన త్యాగరాజపంచరత్నములందు మకుటాయమానమైనది.

# సంగీతము - రసానుభవకారకములు



- ఆలమూరు విజయభాస్కర్

1. సంవాది స్వరాలు ఎనిమిది రసాలను కలిగిస్తాయి.

2. వివాది స్వరాలు, ఆధారషడ్జం వైరాగ్యభావనను, శాంతరసాన్ని కలిగిస్తాయి.

3. కాని కృతిసాహిత్యంలోని స్థాయీభావము, నాదానుభవానికి పైస్థాయిలో పనిచేసి, స్వరములలోని నాదానుభవమునకు భిన్నమైన రసానుభవం కలిగించగలదు.

4. ఈ సాహిత్యానికి మూలమైన కథాసన్నివేశం పైన చెప్పిన అన్నింటికన్న అతీతమైన రసానుభవం కలిగిస్తుంది.

రసానుభవకారకములైన అంశములను ఈ క్రిందివిధంగా పేర్కొనవచ్చును.

1. అన్నిటికన్న ప్రధానమైనది త్యాగరాజ హృదయభావము. "యతో భావః తతో రసః" అన్నది భరతముని సూత్రము. కనుక ఈ భావమే రసోత్పత్తికి అన్నింటికన్న ప్రధానమైన అంశము.

2. ఈ భావానికి ఆధారమైనది సన్నివేశం. త్యాగరాజస్వామి మనసులో ఒక రామాయణసన్నివేశం మెదిలినప్పుడు ఆయనహృదయంలో ఒక అద్భుతభావము ఉత్పన్నమౌతుంది. ఈ భావనయే ఒక సంగీతసాహిత్యసమ్మిళితమైన సుధారసస్రవంతియై ప్రవహిస్తుంది.

3. కృతిసాహిత్యము. ఇది త్యాగరాజ హృదయభావమునకు రూపకల్పన చేస్తుంది. ఆయన హృదయోద్వేగము ఈ కృతిని కేవలం స్తుతిపూర్వకమైన చిత్రకావ్యముగానో, ఆయన భావాన్ని ప్రకటించే గుణీభూతవ్యంగ్యకావ్యముగానో ఎంతో భావగర్భితమైన ధ్వనికావ్యముగానో మారుస్తుంది.

4. ఈ కృతిలోని త్యాగరాజహృదయభావానికి సంగీతం ఒక మనోహరమైన వస్త్రమై, ఆభూషణమై ఏర్పడి అటు రాముని హృదయం రంజింపజేస్తూ, ఇటు రసికుల హృదయాలలో నిరంతరం మారుమ్రోగుతుంటుంది.

5. నాదానుభవం: మనం జాగ్రత్తగా పరిశీలిస్తే ఈ సంగీతంలో నిజమైన సౌందర్యహేతువులుగా గాత్రసౌందర్యం, గమకములలో వివాది సంవాదులలో నిరంతరం ప్రకాశించే నాదసౌందర్యం దర్శనమిస్తుంది.

# మోక్ష నిక్షేప కీర్తనల కర్త
# మునిపల్లె సుబ్రహ్మణ్యకవివరిష్ఠులు

**V.V.KRISHNA RAO**
**APRIL 7, 2018**

శ్రీశారదాదేవ్యై నమః । 08-04-2018; ఆదిత్యవాసరము ।

శ్రీశారదా దయా జ్యోత్స్న!

"శారదా సంతతి~39$^{0}$ । "మోక్ష నిక్షేప కీర్తనల కర్త - మునిపల్లె సుబ్రహ్మణ్యకవివరిష్ఠులు" । (1730? నుండి 1780? వరకు)

తెలుగులో "అధ్యాత్మ రామాయణ కీర్తనలు" చాలా అపురూపమైన సంగీత-సాహిత్య రచనలుగా లోకప్రశస్తిని పొందేయి. ప్రస్తుతకాలంలో మనకి ఈ పాటలు పరిచితమైనవిగా లేకపోవచ్చుగాక! కాని నాలుగైదుదశాబ్దాలక్రితంవరకు మన ఇళ్ళలో స్త్రీలందరూ, ముఖ్యంగా గ్రామసీమలలో, ఈ కీర్తనలని హృద్యంగా పాడుకుంటూ మహిళా సత్సంగాలు నిర్వహించుకోవడం ఆ కాలంలో లోకాచారంగావుండేది. వ్యాసదేవులు, "బ్రహ్మాండపురాణం"లో, శంకర-గౌరీ సంవాదం (dialigue) రూపంలో సీతారామచరిత్రని అధ్యాత్మవిద్యాపరమైన అంతరార్ధ ప్రబోధక తత్త్వగ్రంథంగా విరచించేరు. (Narration of the story of Sita and Rama in terms of the inner spiritual significance and its ultimate philosophy to help the devotional seekers of Sri Rama Brahmam to attain the final bliss is the theme of the "Adhyaatma Raamaayanam").

"అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే" : శ్రీభగవద్గీతా : VIII : 3.

"సర్వకాలాలలోను, సర్వస్థలాలలోను నశించకుండా శాశ్వతంగావుండేదే 'పరబ్రహ్మం'. ప్రత్యగాత్మస్వరూపంలో దేహగతమైన ఆ పరబ్రహ్మమే అధ్యాత్మం".

"అధ్యాత్మరామాయణం", భగవద్గీతలోని, పైనిర్వచనానికి అనుగుణంగా రామకథని వివరిస్తుంది.

**"వేదవేద్యే పరే పుంసి జాతే దశరథాత్మజే!**
**వేదః ప్రాచేతసాత్ ఆసీత్ సాక్షాత్ రామాయణాత్మనా"॥**

"దశరథ తనయునిగా అవతరించిన శ్రీరామచంద్రుడు వేదములద్వారా తెలుసుకోవలసిన

పరమపురుషుడు. అటువంటి శ్రుతిప్రతిపాదితుడైన పరమ పురుషుని చరితము, వాల్మీకిమహర్షి విరచితమైన "శ్రీమద్రామాయణం" రూపంలో ఈలోకంలోకి (పౌరుషేయ) వేదమై ఆవిర్భవించింది".

మహర్షులు పైన విశదంచేసిన ఉపదేశాన్ని అనుసరిస్తూ "అధ్యాత్మరామాయణం" రచన కొనసాగుతుంది. ఆ సంస్కృతరచనకి తెలుగులో పద్యానువాదాలు వెలిసేయి. ఆ అనువాదాలు సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మరామాయణకీర్తనలకి పూర్వమూ, అటు తరవాత కూడా వచ్చేయి.

"అధ్యాత్మరామాయణం"లో కూడా 7 కాండలున్నాయి. వీటిలో మొదటి ఆరు కాండలని, అంటే బాలాది యుద్ధ కాండ పర్యంతమూ, 104 కీర్తనలుగా శ్రీ మునిపల్లె సుబ్రహ్మణ్యకవిగారు, తెలుగులో రచించేరు. సప్తమమైన "ఉత్తరకాండ"ని కవిగారు అనువదించలేదు. ఉత్తరకాండలోని "పంచమ సర్గము" 62 శ్లోకాలున్న "శ్రీరామగీత". దీనిలో మొదటి ఆరు శ్లోకాలు, శ్రీమహాదేవుడు పార్వతీదేవికి చెప్పినవిషయాలతోను, మిగిలిన ఏభై ఆరు శ్లోకాలు రాములవారు లక్ష్మణస్వామికి చేసిన అధ్యాత్మవిద్యాబోధ రూపంలోను ఉన్నాయి. ఉదాహరణకి రెండు శ్లోకాలని విజ్ఞులైన మన సత్సంగసభ్యులముందు ఉంచడం జరుగుతోంది. ఈ శ్లోకాలు, "ఇంద్రవంశ"/ "వంశస్థ"/"ఉపజాతి — ఈ రెంటి మిశ్రమం" వృత్తాలలో రచించబడ్డాయి. ఇంద్రవంశకి, త–త–జ–ర–(12 అక్షరాలు); వంశస్థకి, జ–త–జ–ర–(12 అక్షరాలు) కూర్పుతోవుంటాయి.

శ్లో॥ **యావత్ న పశ్యేదఖిలం మదాత్మకం**
**తావత్ మదారాధన తత్పరో భవేత్ ।**
**శ్రద్ధాలురత్యూర్జిత భక్తి లక్షణః**
**యస్తస్య దృశ్యోఽహమహర్నిశం హృది॥"**

(58 వ శ్లోకం).

"(అధ్యాత్మవిద్యలో అభినివేశంకలిగిన ఉత్తమసాధకుడు, ఇంద్రియగోచరమైన) ఈ సర్వవిశ్వమూ 'అంతా రామమయం, ఈ జగమంతా రామమయం' అనే తాత్త్వికసత్యం నిర్వ్రిరామానుభవంలోకి రానంతవరకు, అతడు (సాధకుడు) నా నిత్యారాధనలో లీనమైవుండాలి. అటువంటి ఉత్కృష్టభక్త్యనుభవం కలిగిన శ్రద్ధాలువు సర్వావస్థలలోను(జాగ్రత్ — స్వప్న — సుషుప్తి); సర్వదా (రేయింబవళ్ళు) తన హృదయంలో నా సాక్షాత్కిరాన్ని కలిగివుంటాడు".

శ్లో॥ **"యః సేవతే మాం అగుణం గుణాత్పరమ్,**
**హృదా కదా వా యది వా గుణాత్మకమ్ ।**
**సోఽహం స్వపాదాంచిత రేణుభిః స్పృశన్,**
**పునాతి లోకత్రితయం యథా రవిః"॥**

(61 వ శ్లోకం).

"నన్ను త్రిగుణాతీతమైన (నిరాకార) నిర్గుణతత్త్వ స్వరూపునిగాకాని, లేక, (సాకార) సగుణ భగవానుడిగాకాని తన హృదయపూర్ణంగా సదా కొలిచే (పరిపూర్ణ)సాధకుడు నా కంటె వేరుకాని నేనే ఔతున్నాడు. సూర్యకాంతి సకలలోకాన్ని పునీతంచేసినట్లు, అతడు తన పాదపరాగరేణువులతో ముజ్జగాలని పవిత్రం చేస్తున్నాడు".

మునిపల్లెవారి జీవితచరిత్రవివరాలు లభ్యంకావడంలేదు. శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారి "ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము"లో విశదంచేయబడిన వివరాలమేరకి, మునిపల్లెవారు శ్రీకాళహస్తిసీమని, 18వ శతాబ్దిలో ఏలిన దామెర వేంకటేంద్రుడు, వారి కుమారుడైన కృష్ణభూపాలుర ప్రాపకంలోవుండేవారని వెల్లడి ఔతూంది. మునిపల్లెకవి సంస్కృతాంధ్రాలలో పాండిత్యమున్న కవిమాత్రుడేకాక, సంగీతస్వర రచన చేయజాలిన కీర్తనకారుడుకూడాను! ఆయన, అధ్యాత్మరామాయణకథని ఆధారంగాచేసుకుని తమ సంగీతకీర్తనలని రచించేరు. వాల్మీకి రామాయణాన్ని ఆధారంగాచేసుకుని, త్యాగయ్యగారు తమ సంగీత కృతులని, కీర్తనలని "త్యాగరాజ రామాయణం" గా రచించేరు. అదేవిధంగా సుబ్రహ్మణ్యకవి వ్యాస అధ్యాత్మరామాయణాన్ని అనుసరించి, తమ సంగీత కీర్తనల రూపంలో "మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మరామాయణం" కూర్పు చేసినట్లు భావించడం బాగుంటుంది.

ఈ కీర్తనలు స్త్రీల పాటల సంప్రదాయానికి అనువైన రీతిలో మునిపల్లెకవిగారు రచించి, స్వరపరచడంవలన, ఈ కీర్తనలు సాహిత్యంలోనూ, సంగీతపరమైన రాగ–తాళ–లయాత్మక సంవిధానంలోనూ బహుజన అభ్యాస సౌలభ్యంతో అలరారుతున్నాయి. ఈ కీర్తనలచివర, 'శేషాద్రివాసుడు', 'శేషశైలాధిపుడు', 'శేషగిరీశుడు' మొదలైన ముద్రల ప్రయోగం ఉన్నందున, ఇవి అన్నీ శ్రీవేంకటేశ్వర వర వరదుడికి అంకితంగా రచించబడ్డాయని తెలుస్తూంది.

ఈ కీర్తనల నిర్మాణం, పల్లవి, అనుపల్లవి, చరణాలతో కూడుకునివుంటుంది. పల్లవి, అనుపల్లవి సామాన్య సాహిత్య–సంగీత నిర్మితిని కలిగివున్నా, చరణాలు కథాప్రధానమైనవికనుక పెద్దవిగావుంటాయి. కథాఘట్టాలననుసరించి చరణాలు కనీసం మూడునుండి పది–పన్నెండువరకువుంటాయి. సంగీతపరంగా, పల్లవి, అనుపల్లవి కృతులలోలాగేవున్నా, సంగీతానికిసంబంధించిన సంగతులకి అవకాశం వుండదు. అలాగే, కథాప్రాధాన్యత వలన చరణాలనిడివి, చరణాలసంఖ్య ఎక్కువగా వుండడంవలన "సంవాద దరువు" పద్ధతిలో

సాహిత్య-సంగీత-గానాల కూర్పులువుంటాయి. ధాతు - మాతు కల్పనా దక్షత కలిగినవాడినే "వాగ్గేయకారుడు" అంటారు. "ధాతువు" అంటే, సంగీతానికి సంబంధించిన స్వర-తాళాల కూర్పు అని అర్థం. అలాగే, "మాతువు" అంటే, సంగీతం పాడడానికి అనువైన సాహిత్యభాగం అన్నమాట. చరణాలు కథాఘట్టాలతో నిండివుండడంవలన, విస్తృతమైనకూర్పుని కలిగివుండడం సహజం. అందువలన ఇటువంటి సందర్భాలలో, ఒకే ధాతుప్రయోగం నాలుగు లేక ఎనిమిది మారులు సంగీతపరంగా పునరావృత్తి ఔతూండగా, సాహిత్యంమాత్రం ప్రతి సంగీత ఆవృత్తికి మారిపోతూ, కథ ముందుకి వెళ్ళడానికి దోహదంచేస్తుంది. ఆ విధంగా, అధ్యాత్మరామాయణ కీర్తనలు కథాప్రాధాన్యం కలిగిన ప్రత్యేక ప్రక్రియకి అనువైన క్రొత్త బాటలకి దారులు తీసేయన్నమాట! అందుకనే, డా. బాలాంత్రపు రజనీకాంతరావుగారు అన్నమాచార్యుల గేయాలు సంకీర్తనాత్మకములు, క్షేత్రయ్య పదాలు అభినయాత్మకములు, సుబ్రహ్మణ్యకవి కీర్తనలు ఆఖ్యానాత్మకములు __ అంటే, ఒక వ్యక్తి కథ చెప్పుతున్నట్లుగా కీర్తనలను గానముచేసుకొనిపోవుట." అని వివరించేరు. సంగీత-సాహిత్యాలలో తగిన పరిజ్ఞానం కలిగినవారు, పూర్వం వీటిని పల్లెలలోని సత్సంగాలలో పాడుతూ, మధ్యలో కథని వివరిస్తూ సత్కథాకాలక్షేపం చేసేవారు.

భైరవిరాగం, అటతాళంలో, "వినవే సత్యవాణి శర్వాణి అలివేణి నీరజపాణి", కేదారగౌళరాగం, ఆదితాళంలో, "సీతారామమారుతి సంవాదము చేరివినవే", నాదనామక్రియరాగం, ఆదితాళంలో, "ఇందువదనా వినవే ఈ చరితము", సౌరాష్ట్రరాగం, ఆదితాళంలో, "వినవే సుగుణాన్వితా – గిరిరాజసుతా", బిలహరిరాగం, అటతాళంలో, "శరణు శరణని రామచంద్రుని అహల్య – –", సురటిరాగం, ఆదితాళంలో, "చేరి వినవే శౌరి చరితము – గౌరీ! సుకుమారీ! గిరివర కుమారీ" మొదలైన అనేక అధ్యాత్మరామాయణ కీర్తనలు, తరచుగా, ఇదివరకు, మన ఇళ్ళలోనో, విజయవాడ భక్తిరంజనిలోనో, సత్సంగ సంగీత గోష్ఠులలోనో వినబడుతూనేవుండేవి. ఈ కాలంలో మనకి "యూట్యూబు" మాత్రమే శరణ్యం!

ఇంతకన్న మునిపల్లె సుబ్రహ్మణ్యకవివరుల గురించిన వివరాలు ఏవీ మనకి లభ్యం కావడం లేదు. అందుకని ఆ మహాపురుషుడినిగురించి ఈ మాత్రమే తెలుసుకోగలిగినందుకు అసంతృప్తులమైనా, మన హార్దిక అంజలిని వారి పాదాలచెంత సమర్పించుకుని, వారి కీర్తనలని విని, సంతృప్తులమౌదాం!

స్వస్తి

# వాణి ప్రియతనూజ సుధారాణి

సంగీతరంగంలో పరిచయం అవసరం లేని పేరు ఉధ్వన్మని శ్రీమతి మండా సుధారాణి గారిది. విద్యలనగరంగా ఖ్యాతిగాంచిన విజయనగరంలో జన్మించి, ఎందరెందరో సంగీత విద్వాంసులను సంగీతరంగానికి అందించిన సంగీత సద్గురువులు యివటూరి విజయేశ్వరరావు సుశిక్షణలో విదుషీమణిగా ఎదిగారు. దేశంలో ప్రసిద్ధిచెందిన మద్రాస్ మ్యూజిక్ అకాడమీ వంటి ప్రఖ్యాత సంగీత సభలలో కచేరీలు చేయడమే కాకుండా, అమెరికా వంటి విదేశాలలోనూ తమ గానాన్ని వినిపించి ప్రశంసలు అందుకొన్నారు. ఎందరెందరో విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దతూ తమ గురువుగారి బాటలో పయనిస్తున్నారు.

**'మానవ వనరుల అభివృద్ధి నాకెంతో ఇష్టం'** అంటారు సుధారాణి. దానికోసం 'హంస అకాడమీ'ని స్థాపించి పిల్లలలో మన సంగీతం, సాహిత్యం, మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహనను కల్పిస్తూ, మన సంస్కృతిపై వారికి అభిమానాన్ని కలిగిస్తూ, వారిని సంస్కారవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. మేలైన భావితరాన్ని రూపొందించాలనే సత్ సంకల్పంతో అవిరళ కృషి సల్పుతున్నారు. ఆమె కృషికి గుర్తింపుగా ఇటీవల కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు ఆమెను వరించింది. ఆ సందర్భంగా 'గానకళ' వారిని పలకరించింది. సంగీతాన్ని గురించి ఎన్నెన్నో విషయాలు వారితో ముచ్చటించడం జరిగింది. ఆ విశేషాలన్నీ మీకు అందిస్తున్నాం. అందుకోండి.

**గానకళ :** నమస్కారం అండి !

**సుధారాణి :** నమస్కారం !

**గానకళ :** కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డ్ అందుకొన్నందుకు అభినందనలు.

**సుధారాణి :** కృతజ్ఞతలు. ఈ అవార్డు కేవలం నాకు వచ్చిందని అనుకోవడం లేదు. ఇది నా గురుపరంపరకు వచ్చిన అవార్డుగా నేను భావిస్తున్నాను. మా గురువుల ఆశీర్వాదంతో ఈ స్థాయికి ఎదిగాను. కనుక ఇది మా గురుపరంపరకు చెందుతుంది.

**గానకళ:** మీ గురువుగారు ఇవటూరి విజయేశ్వరరావు గారి గురించి, వారి శిక్షణా విధానం గురించి, వారితో మీ అనుభవాలు చెప్పండి.

**సుధారాణి :** మా గురువుగారు సంగీతంలో అపారమైె జ్ఞానాన్ని కలిగి ఉండేవారు. ఎన్నెన్నో అపురూపమైన రాగాలనుకూడా వారు అవలీలగా వాయించేవారు. ఒకసారి వారు ఆకాశవాణిలో సరస్వతీ మనోహరి రాగంలో రాగం, తానం, పల్లవి వాయించారంటే వారి ప్రతిభ ఎంత గొప్పదో మనకు తెలుస్తుంది. శారీరపరంగా ఆయనకు గల ఇబ్బందిని అధిగమించి వారు ఎంతో సంగీత సంపదను ఆర్జించారు. ఆకాశవాణిలో వచ్చే సంగీత శిక్షణలో విద్వాంసులు చెప్పిన కీర్తనలను అన్నింటినీ

వారు పాఠం చేసారు. సంగీత శిక్షణను వారిలా ఉపయోగించుకొన్నవారు చాలా అరుదు. ఓలేటి గారు, బాలమురళీగారు మున్నగు విద్వాంసుల పాఠాలన్నీ వారికి కరతలామలకమే. వారు విజయనగరంలో ఉన్నప్పుడు, ఆ ఊరికి కచేరీకోసం వచ్చిన విద్వాంసులను కలసి, వారి నుంచి కీర్తనలు నేర్చుకొనేవారు. ఈ విధంగా వీరు ఎంతో సంగీత జ్ఞానాన్ని సంపాదించడంలో వీరికి, వీరి గురువుగారైన ద్వారం నరసింగరావు నాయుడుగారే ఆదర్శం అనిపిస్తుంది. ఒకసారి నాయుడుగారికి వీధిలో ఏక్ తారాను మీటుతూ పాడుకొంటూ వెళుతున్న ఓ వ్యక్తి తరసపడ్డాడట. ఆ పాట నచ్చి, నాయుడుగారు ఆ వ్యక్తిని పిలిచి, అతని గురించి విచారించారట. ఆ వ్యక్తి దక్షణాదికి చెందిన వాడని, అతను స్వాతి తిరునాళ్ కీర్తనలు పాడుతున్నాడని తెలుసుకొని, అతనిని ఆదరించి, అతని ద్వారా వారు ఆ కీర్తనలను నేర్చుకోవడమే కాకుండా శిష్యులకు నేర్పించారట. మా గురువుగారు కూడా అటువంటి విశాలమైన మనస్సుకలవారే.

తనకున్న సంగీత విద్యను పదిమందికీ పంచాలనే తపన వారికి ఎంతో ఉండేది. శిష్యుని సైకాలజీని అర్థంచేసుకొని, వారి అవసరాన్ని గుర్తించి అతి సామాన్యమైన శిష్యుని నుంచి అసాధారణ ప్రతిభగలవారికి కూడా వారికి తగిన రీతిలో బోధించడం వారి ప్రత్యేకత. శిష్యుల బలాలు, వారి బలహీనతలను వారు గుర్తించేవారు. బలాలను ముందుగా శిష్యులకు తెలియజేసి వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచేవారు. బలహీనతలు సున్నితంగా తెలియజేసి వాటిని అధిగమించే పద్ధతులను, మార్గాలను వారికి సూచించే వారు. ప్రతీ శిష్యునికీ అతనికి తగిన విధంగా బోధన చేసేవారు. కేవలం బోధించడమే కాకుండా, సాధన ఎలా చెయ్యాలి? ఎందుకు చెయ్యాలి? మొదలైన విషయాలు కూడా తెలిపి, వారి చేసే సాధనను కూడా మానిటర్ చేసేవారు. కేవలం పిల్లలకు సాధన చెయ్యండి అని చెప్పడమే కాకుండా వారు ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం తప్పకుండా సాధన చేస్తూ, శిష్యులకు ఆదర్శంగా ఉండేవారు. కీర్తనల అర్థాలను, వాటి అంతరార్థాలను తెలుగు, సంస్కృత ఉపన్యాసకుల ద్వారా తెలుసుకొని, ఆ విషయాలు, విశేషాలు మాకు కూడా బోధిస్తూ, వాగ్గేయ కారుల హృదయం ఏమిటో మాకు అవగతం చేసేవారు. వారు ప్రతీరోజూ సంగీతం వినేవారు. సంగీతం గురించే సహ విద్వాంసులతో నిరంతరం చర్చించేవారు. వారి ఇంటిని ఒక సంగీత విశ్వవిద్యాలయంలా తీర్చిదిద్దారు. విద్యార్థులు సంగీతం వినడానికి ఆడియో లైబ్రెరీ, పుస్తకాలు చదివి సంగీతాభివృద్ధి చేసుకోడానికి ఒక గ్రంథాలయం, సంగీత ప్రదర్శనకు వీలుగా ఒక హాలు వారి ఇంటిలో ఉన్నాయి. ప్రతీరోజూ సాయంత్రం కచేరీ పద్ధతిలో వారు వాయించేవారు. మృదంగవిద్వాంసులు అనుసరించేవారు. శిష్యులు అందరూ వచ్చి వినేవారు. కచేరీని ఎలా విజయవంతంగా చెయ్యాలో విద్యార్థులు గ్రహించేవారు. శిష్యుల చేత కూడా ప్రదర్శన చేయించేవారు.

శిష్యులందరూ క్రమశిక్షణతో సోదర సోదరీ

భావంతో ఉండేలా చూసేవారు. వారి దగ్గర విద్యనేర్చిన వారు గొప్ప విద్వాంసులుగా ఎదిగినవారేకాక, మంచి శ్రోతలుగా, క్రమశిక్షణగలిగిన మంచి వ్యక్తులుగా రూపొందిన వారెందరో. ఒక్క సంగీతము కాకుండా విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి వారి బోధన దోహదపడేది. ఇలా వారి గురించి ఎంత చెప్పినా తరగదు. వారు అవార్డులకు అతీతులు.

**గానకళ :** మీరు ఎన్నో అపురూపరాగాలను, వాటిలో పల్లవులను పాడారు కదా! వాటిని మీరు ఎలా సాధన చేసారో వివరిస్తారా?

**సుధారాణి :** మీకు ముందుగా నేను చెప్పినట్టుగా మా గురువుగారు చెంచు కాంబోజి, మాళవి వంటి అపురూపరాగాలను అవలీలగా వాయించేవారు. ఎంతటి అపురూప రాగాన్నైనా కనీసం అరగంట సేపైనా వాయించగలిగే నేర్పు వారికి ఉండేది. వారు ఈ రాగాలను మాకు బోధించారు. వాటిని నేర్చుకొని పాడాను. అపురూపరాగాలను నేను పాడగలిగానంటే అది మా గురువుగారి చలవే. ప్రతీరోజూ ప్రసిద్ధ రాగంతో పాటు ఒక అపురూపరాగం కూడా సాధన చేసేదానిని. నా సాధన నాలుగునుంచి ఆరుగంటలు ప్రతీరోజూ జరిగేది. అందుచేత అపురూప రాగాలను, వాటిలో పల్లవులను పాడగలిగాను.

**గానకళ :** మీరు పంచనడ పల్లవి ప్రదర్శన కూడా చేసారు. అది పాడాలనే ఆలోచన మీకు ఎలా వచ్చింది? దానిని ఎలా సాధించగలిగారు?

**సుధారాణి :** మా నాన్నగారు ఒకసారి షట్ కాల గోవిందమారార్ గురించి విన్నారు. మా గురువుగారితో మా అమ్మాయి చేత కూడా షట్ కాలం పాడించండి అని మా నాన్నగారు అడిగారట. ఇలా అడిగిన విషయం నాకు తెలియదు. ఒకసారి మా గురువుగారికి షుగర్ బాగా ఎక్కువై ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో ఉన్నారు. అప్పుడు నేను వారి వద్దనే ఉన్నాను. నన్ను పిలిచి, షట్ కాలం గురించి చెప్పి, ఈ విధంగా పల్లవి పాడితే బాగుంటుందని నాకు పాడి చూపించారు. వారు అలాంటిస్థితిలో ఉండి కూడా సంగీతం గురించి, అందులోనూ షట్ కాలం గురించి ఆలోచించడం, దానిని నాకు బోధించడం ఎంతో ఆశ్చర్యం. అంటే వారు ఎలాంటి పరిస్థితిలో ఉన్నా సరే సంగీతం గురించి తప్ప వేరే ఏదీ ఆలోచించేవారు కారు అని మనకు స్పష్టం అవుతుంది. గురువుగారు చెప్పినదానిని నేను గ్రహించి సాధన చేసాను. భగవదనుగ్రహంచేత వారు తిరిగి ఆరోగ్యవంతులు అయ్యారు. నేను వారి వద్దకు వెళ్ళి, వారు చెప్పిన షట్ కాల పల్లవిని పాడి వినిపించాను. వారు ఎంతగానో సంతోషించి, వారి చేతిలో ఉన్న తంబూరాను నాకు బహుమతిగా ఇచ్చారు.

**గానకళ :** మన తెలుగు రాష్ట్రాలలో శాస్త్రీయ సంగీతానికి ఆదరణ, అవకాశాలు తక్కువ. ఎంత విద్వత్తు ఉన్నా ప్రదర్శించడానికి తగిన వేదికలూ తక్కువే. ఇటువంటి పరిస్థితిలో కూడా కష్టపడి సాధన చెయ్యాలా? అనుకొనే వారికి మీరు ఏం చెబుతారు ?

**సుధారాణి :** మనకు అవకాశాలు వస్తేనే మన విద్యను పెంచుకొందాం అని కాకుండా సంగీతాన్ని సంగీతం కోసమే నేర్చుకోవాలి. సాధన చెయ్యాలి.

ఎప్పటికప్పుడు మన స్థాయిని పెంచుకోవడానికి కృషి చెయ్యాలి. సంగీతాన్ని ఒక తపస్సులా భావించాలి. దానితో బ్రహ్మానందాన్ని పొందాలి. మా గురువుగారు ఆయనకు గల శారీరక ఇబ్బంది వలన అంతగా ప్రదర్శనలు చేయలేదు. కానీ వారు ఎంతో జ్ఞానాన్ని సముపార్జించారు. అంత జ్ఞానం ఉండడం వల్లనే మా అందరికీ పంచగలిగారు. మా అందరినీ విద్వాంసులుగా పెంచగలిగారు. 'నువ్వు పంచనడ పల్లవి పాడినా నీకు ఎవరూ కనీసం కాఫీ నీళ్ళు కూడా ఇస్తారని ఆశించకు' అంటూ మా గురువుగారి గురువుగారైన ద్వారం నరసింగరావు నాయుడు గారు చెప్పేవారట. మా గురువుగారు దానినే పాటించారు. నేను కూడా మా గురువుగారికి అనుసరించాను. భగవదనుగ్రహం వలన నాకు అవకాశాలు కూడా వచ్చాయి.

**గానకళ:** సంగీత కచేరీ విజయవంతంగా జరగాలంటే ఏమి చేయాలంటారు?

**సుధారాణి :** సంగీత కచేరీని విజయవంతం చేయాల్సిన బాధ్యత కళాకారులపైనే ఉంటుంది. శ్రోతలలో పండితులు, పామరులు కూడా ఉంటారు. పాడేవారికి తాను పాడే వాటిపై పూర్తి అవగాహన ఉండాలి. తాను పాడే రాగం, తాళం, కీర్తనల అర్థం, భావం వీటిని పూర్తిగా తెలుసుకొని ఉండాలి. మనం పాడేది వినడానికి, సొంపుగా ఉండాలి, విషయం తెలిసిన వారు కూడా దానిని మెచ్చుకొనే విధంగా పాండిత్యాన్నికూడా ప్రదర్శించాలి.సంగీతం వీనులకు విందుగాను, మనసును ద్రవింపచేసేదిగాను, బుద్ధికి చురుకుదనం పుట్టించేదిగా ఉండాలి. దీనికి తగిన సాధన అవసరం.

**గానకళ :** మన తెలుగు రాష్ట్రాలలో కూడా తమిళనాడులోలా శాస్త్రీయ సంగీతానికి ఆదరణ పెరగాలంటే ఏమి చేయాలంటారు?

**సుధారాణి :** మన తెలుగు రాష్ట్రాలలో విద్వాంసులంతా కలసి ముందుగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలి. పిల్లలకు సంగీతం చేరువ చేయడానికి పలురకాల కార్యక్రమాలను రూపొందించాలి. సెలవరోజులలో పిల్లలలో శ్రోతలలో సంగీతంపైన అవగాహన పెంపొందించడానికి విద్వాంసులు వారితో ఇంటరాక్ట్ అవ్వాలి. పలురకాల వర్క్ షాప్స్ ఏర్పాటు చెయ్యాలి.

సినిమా వంటి పాపులర్ మీడియాలో శాస్త్రీయ సంగీతానికి, సంబంధించిన విషయాలు ఉంటే సంగీతం అందరికీ చేరువఅయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కచేరీలు ఎంత విరివిగా జరగాలని అనుకొంటున్నామో, దానితో పాటు శ్రోతలలో, పిల్లలలో సంగీతంపై అవగాహన, అభిరుచికలిగే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్స్ శ్రోతల ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు చెప్పడం ఇటువంటివి కార్యక్రమాలు కూడా విరివిగా జరగాలి. దీనివల్ల శ్రోతల సంఖ్య పెరుగుతంది. మన సంగీతం పట్ల గౌరవం కలుగుతుంది. త్యాగరాజస్వామి చెప్పినట్లు 'తెలివితో, చెలిమితో, కరుణగల్గి' ఇటువంటి కార్యక్రమాలను చేస్తే మంచి ఫలితం ఉంటుంది. విద్వాంసులంతా కలసి ప్రశ్నోత్తరాలు, ప్రదర్శనోపన్యాసాలు విరివిగా చేస్తే,

తప్పకుండా మంచి ఫలితాలను సాధించవచ్చు.

**గానకళ :** మీ గురువుగారిలా మీరు కూడా ఎందరో శిష్యులను తయారు చేసారు, చేస్తున్నారు. మీ శిక్షణా విధానం గురించి తెలపండి. మనోధర్మ సంగీతం విద్యార్థులలో అభివృద్ధి ఏ విధంగా చేయవచ్చు?

**సుధారాణి :** పూర్వం గురువుగారితోనే కూడా ఉండి సంగీతం నేర్చుకొనేవారు. కానీ ప్రస్తుతం ప్రతీరోజూ పాఠం నేర్చుకొనే పరిస్థితులు లేవు. పాఠం, వారానికి ఒకటి, రెండు రోజులు నేర్చుకొంటారు. నేను నా శిష్యులతో ప్రతీరోజూ వారు సంగీత పరంగా (ఏమి సాధన చేసారో) తెలుసుకొంటాను. వారు నాతో కనెక్టెడ్ గా ఉండేలా చేసుకొంటాను. వారి సాధన సరిగా జరిగేలా తగిన సూచనలు ఇస్తాను.

మనోధర్మ సంగీతం అభివృద్ధి చెందాలంటే స్వరజ్ఞానాన్ని పెంపొందించడం అవసరం. స్వరజ్ఞానాన్ని పెంపొందించడం కోసం విద్యార్థులకు ఎంతకాలం పట్టినా పరవాలేదు. కానీ అది అభివృద్ధి చెందడం అవసరం. దానికోసం విద్యార్థులకు ఎన్నో విధాలుగా శిక్షణ ఇస్తాను. ముఖ్యంగా నా శిష్యులకు సంగీత పరీక్షలు ఉత్తీర్ణులు అవడం కోసం సంగీతం నేర్చుకోవడం కాదని, పరీక్ష ఉత్తీర్ణులు అయ్యేస్థాయి వచ్చేదాకా నేర్చుకొని ఆ తరువాత మాత్రమే పరీక్షకు వెళ్ళమని సూచిస్తాను.

**గానకళ :** ప్రస్తుతం టి.ఎమ్. కృష్ణకు 'సంగీత కళానిధి' బిరుదును ఇవ్వాలనే నిర్ణయం చాలా వివాదాస్పదం అవుతోంది. దీనిగురించి మీ అభిప్రాయం చెప్పండి.

**సుధారాణి :** టి.ఎమ్. కృష్ణయొక్క సంగీత ప్రతిభ ఎంతో గొప్పదని చెప్పాలి. అతని ప్రతిభను గురించి ఏ వివాదమూ లేదు. అయితే సంగీతంలో సాహిత్యం అనేది అంతముఖ్యంకాదు అనే ఆయన అభిప్రాయంతో నేను ఏకీభవించను. ఎందుకంటే సంగీత త్రిమూర్తులు మొదలైన మహా వాగ్గేయకారులకు ఆ కీర్తనలు అప్రయత్నంగా భగవదనుగ్రహంతో వచ్చాయి. అందుకే ఆ కీర్తనలు, వాటి సాహిత్యాలు అంతగొప్పవి. వాటిని తక్కువ చేసి మాట్లాడే అర్హత ఎవరికీ లేదనేది నా అభిప్రాయం. కీర్తనలలో సాహిత్యపు అందాలను ఆస్వాదిస్తూ, దానిలో గల భావానికి తన్మయులయ్యేవారు కూడా ఎందరో ఉన్నారు. అలాగే సంగీతంలో బ్రాహ్మణుల ఆధిపత్యం ఉందని, అబ్రాహ్మణులకు అది దూరం అనే ఆయన అభిప్రాయం కూడా సమర్థనీయం కాదు. ఎందరో బ్రాహ్మణేతరులు కూడా సంగీతరంగంలో ఉన్నారు. ఎన్నెన్నో గౌరవాలను అందుకొన్నారు. సంగీతంలో ప్రతిభే కొలమానం కానీ కులం కాదు. మనం ఏమీ పాడినా, గ్రహభేదం చేసినా ఆధార షడ్జం ఎలా వదలమో అలాగే, మనం ఏ ప్రయోగాలు చేసినా అవి సంప్రదాయ బద్ధంగా ఉండాలి తప్ప దానికి విరుద్ధంగా ఉండకూడదు. కృష్ణ సంప్రదాయ విరుద్ధంగా చేసే ప్రయోగాలు హర్షనీయంకావు. ఈ విధంగా అందరి నమ్మకాన్ని కృష్ణ కోల్పోయాడు.

**గానకళ :** మీరు స్థాపించిన 'హంస' అకాడమీ, దాని ద్వారా మీరు చేస్తున్న కార్యక్రమాలను గురించి చెప్పండి.

**సుధారాణి :** హంస అకాడమీని 2015 లో

స్థాపించాం. దీనిద్వారా విద్యార్థినీ విద్యార్థులకు సంగీతంలో శిక్షణను ఇవ్వడం జరుగుతోంది. పరీక్షల సిలబస్ పూర్తి అయ్యాక మాత్రమే విద్యార్థులను పరీక్షలకు పంపడం జరుగుతోంది. 'హంస' విద్యార్థినీ విద్యార్థులు CCRT స్కాలర్షిప్ లను కూడా సాధించారు. ప్రతీ ఆదివారం 'జిజ్ఞాస' అనే కార్యక్రమాన్ని విద్యార్థులకు, వారి తల్లి తండ్రులకు కలిపి నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సంగీతం, మన సాహిత్యం పట్ల అవగాహనను కల్పిస్తున్నాము. అదేవిధంగా వారిలో దేశభక్తిని, నైపుణ్యాలను పెంచేందుకు కూడా కృషిచేస్తున్నాము. పిల్లలకు భారత, భాగవత, రామాయణాలలో పద్యాలను, శ్లోకాలను పాడడంలోను, వాటి అర్థం చెప్పడంలోనూ శిక్షణ ఇస్తున్నాం. స్వయంగా పిల్లలు పద్యాలను కంపోజ్ చేసి పాడే నైపుణ్యాన్ని కూడా వారికి కలిగిస్తున్నాం. త్యాగరాజ జయంతిని నిర్వహిస్తూ, ఎందరో విద్యార్థినీ విద్యార్థులచేత త్యాగయ్య కీర్తనలను గానం చేయిస్తున్నాం. ప్రతీ సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తూ 'హంస' అకాడమీ విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాలు కల్పిస్తున్నాం. పెద్దవారికి సాహిత్యం పట్ల, పద్యరచన పట్ల అవగాహన పెంపొందించేందుకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నాము. ప్రతీ సంవత్సరం వ్యాసపౌర్ణమి రోజున విద్వాంసులకు అవార్డ్ ఇచ్చి సత్కరిస్తున్నాము. ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే ఆడపిల్లలకు, సంగీత శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తున్నాం. ఇలా ఎన్నో రకాల కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్నాం. హంస అకాడమీ జూన్ 2024 నుంచి 'భారతీయ సంగీత పరిచయం' అనే ఒక ఆన్లైన్ కోర్సును ప్రారంభిస్తోంది. ఇది ఒక సంవత్సరం పాటు జరిగే కోర్సు. ఇది ఏ వయసు వారైనా చేయవచ్చు. ఈ కోర్సు పూర్తి అయ్యాక వారు సంగీతం నేర్చుకోవచ్చు. ఈ కోర్సు చేసిన వారు సంగీతం నేర్చుకోకపోయినా మంచి శ్రోతలుగా, మన సంగీతం పట్ల అభిమానం కలవారుగా మన సంగీతాన్ని గౌరవించేవారుగా తయారౌతారు.

**గానకళ :** యువకళాకారులకు మీ సందేశం ఏమిటి?

**సుధారాణి :** ఏ విద్యలో రాణించాలన్నా షార్ట్ కట్స్ లేవు. సాధన చేయడం అత్యంత అవసరం. షార్ట్ కట్ మార్గంలో తొందరగా పైకి ఎదిగినా అంత తొందరగాను పతనం అవడం జరుగుతుంది. మంచి గురువు దగ్గర నేర్చుకోవడం, నేర్చుకొన్నదానిని సాధన చేయడం ముఖ్యం. సంగీతం బాగా వింటూ ఉండాలి. పూర్వపు విద్వాంసులవి, ప్రస్తుత విద్వాంసులవి వినాలి. అన్ని రకాల బాణీలు విని, దానిలో మంచిని గ్రహించాలి. తను ఒక కొత్త బాణీని రూపొందించుకోవాలి. సంగీతం గురించి, కీర్తనల గురించి చదవడం కూడా అవసరమే. మన సంస్కృతి గురించి బాగా అవగాహన చేసుకోవాలి. సంగీతం ద్వారా మన ఆత్మను అభివృద్ధి చేసుకోవాలనే లక్ష్యం కలిగి ఉండాలి.

'గానకళ'పై అంత్యంత అభిమానంతో చాలా సమయాన్ని వెచ్చించి ఇంటర్వ్యూ ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో సుధారాణి గారిని 'పద్మ' అవార్డ్ కూడా వరించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటోంది గానకళ.

### Bharat Ratna Musicians – 6

# Assamese Playback Singer Bhupen Hazarika



**Cdr G. Sriramarao,** I.N(Retd)

ఈ శీర్షికలో రాబోయే సంచికలలో గానకళ పాఠకులకు ప్రముఖ సంగీత విద్వాంసులపై భారతదేశంలో వెలువడిన తపాలా బిళ్ళలు మరియు కవర్లు, ఇతర ముఖ్యమైన అంశాలను సచిత్రమాలికగా మనకు అందజేయబోతున్న Cdr G. శ్రీరామారావు (విశ్రాంత ఉద్యోగి) జాతీయ స్థాయిలో పేరొందిన స్టాంపులు, నాణేలు తదితర అమూల్యవస్తువుల సేకరణాభిలాషి.

ప్రత్యేకంగా భారతీయ సంగీతానికి సంబంధించిన కళాకారులపై వెలువడిన పై విషయాలను సేకరించి, పలు పట్టణాల్లో ప్రదర్శనలను ఏర్పాటు చేసిన ఔత్సాహికులు. భారత నావికాదళంలో కమిషన్డ్ అధికారిగా 1967 నుండి 1993 వరకూ కమెండర్ హోదాలో పనిచేసినవారు. సంగీతాభిరుచి కలిగి 1990-96 ప్రాంతాలలో కులపతి ఐ.వి.యల్. శాస్త్రి గారి మార్గదర్శకత్వంలో గురువులు శ్రీ వి.వి. వి. శంకరం వద్ద సంగీత విద్యనభ్యసించి, డిప్లమో పొందారు.

ఈ సేకరణ క్రమంలో 4000 స్టాంపులు, 200 నాణేలు, 180 కాగితపు కరెన్సీ, సంగీతానికి సంబంధించినవి సంపాదించుటయే కాకుండా ప్రపంచవ్యాప్తంగా 13 దేశాలలో సంగీతవిద్వాంసుల పేర నిర్వహించబడుచున్న 76 పోస్టాఫీసుల విలువైన సమాచారం కూడా వీరివద్ద ఉంది. విశాఖ మ్యూజిక్ అకాడమీ, విశాఖపట్నం వారి సంగీత కార్యక్రమాల్లో వీరి సేకరణ ప్రదర్శనను తిలకించిన పద్మవిభూషణ్ శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ నుండి ప్రసంశలు అందుకున్నారు. ప్రఖ్యాత మద్రాసు మ్యూజిక్ అకాడమీలో కూడా 2014వ సంవత్సరంలో వీరి సేకరణాంశాలు 4 రోజుల పాటు ప్రదర్శనకు ఉంచబడ్డాయి. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో వీరి సేవకు గుర్తింపు లభించింది.

గానకళ ద్వారా ఆ విశేషాలను అందిస్తున్న శ్రీ రామారావు గారికి ధన్యవాదాలు.






Bhupen Hazarika

Bhupen Hazarika was an Indian play back singer, lyricist, musician, singer poet and film maker from Assam widely known as Sudhakantha. His songs, written and sung mainly in the Assamese language by himself are marked by humanity and universal brotherhood and have been translated and sung in many languages most notably in Bengali, and Hindi. His songs, based on the themes of communal amity, universal justice and empathy, have become popular among the people of Assam besides West Bengal and Bangladesh. He is also acknowledged to have introduced the culture and folk music of Assam and North East India to Hindi cinema at the national level. He was awarded Bharat Ratna posthumously in 2019.

He received the National Film award for the Best Music Direction in 1975. RecIpIent of Sangeet Natak Academy award (1987), Padmashri (1977) and Padma Bhushan(2001). Hazarika was awarded the Dada Saheb Phalke award (1992), highest award of India for cinema by the Government of India, and Sangeet Natak Academy Fellowship(2008), the Highest award of Sangeet Natak Academy, India's national Academy for Music, Dance and Drama.




A stamp of RS.5 and a miniature sheet with Bhupen Hazarika  was issued in 2013 on completion of 100 years of India Cinema






First day cover of Legendary Singers of India including RS.5 stamp on Bhupen Hazarika




Sheetlet of Legendary singers of India

Professional life

After he completed his M.A he briefly worked at the All India Radio station at Guwahati, before embarking on his Doctoral studies at Columbia University. His thesis ‘ Demystifying Dr Bhupen Hazarika: envisioning education for India ‘ edited by Tej Hazarika and published by Cool Grove Press was available in US. Soon after completing his education, he became a teacher at Gauhati University. After few years he left the job and went to Kolkata where he established himself as a successful Music Director and singer. During that period Hazarika made several award-winning Assamese films such as Shakuntala, Pratidwani etc. and composed evergreen music for many Assamese films. He was also considered a new  trend setter in Bengali Music . The famous musical genre of West Bengal, the Jeevanmukhi geet started by Kabir Suma in 1990's thought to be influenced by Hazaarika. Bhupen Hazarika composed music for films from Bangladesh too which got International acclaim. He was elected as the President of Assam Sahitya Sabha in 1993.

# MUSIC LEGACY OF MUNUGANTI FAMILY

Carnatic music is one of the two main classical music traditions of India, the other being Hindustani music. It has its roots in the southern part of India and is primarily associated with the states of Tamil Nadu, Karnataka, Andhra Pradesh, Telangana, and Kerala. Carnatic music is not just a musical form but also a cultural and spiritual experience. Its complex structure, emotional depth, and emphasis on devotion make it a unique and profound tradition within the world of classical music. The propagation of Carnatic music historically relied on the guru-shishya parampara where the students learn directly from a guru (master). This pedagogical approach places a strong emphasis on oral tradition, with students not only memorizing compositions but also internalizing the subtleties of expression imparted by their teachers. The musical stage in Kakinada had also in a similar fashion begun from a prominent figure who helped with the spread of musical knowledge.,

Sri. C.S. Krishnayyar was the pioneer in establishing the Carnatic music stage in Kakinada. He had initially travelled to Kakinada on the pretext of his employment and settled there for the decades to come. He played a crucial role in founding the Carnatic Music tradition in Pithapuram and Kakinada. Additionally, the Regella family played significant roles in introducing Hindustani music to Kakinada.

As a Carnatic music Vidwan, he initiated music instruction through classes and sessions, garnering numerous students and disciples. Over time, Carnatic music became synonymous with Kakinada during this era. The students of Sri. Krishnayyar disseminated their knowledge to various places around Kakinada, including Amalapuram, Rajolu, and beyond.

**Sri. Munuganti Sree Ramulu Panthulu gaaru**, one of the ardent disciples of Sri. Krishnayyar learned Carnatic music with high dedication and became a great Vidwan. He was a great violinist too. Driven by his passion and commitment, he effectively promoted Carnatic music. He founded a music school and Gaana Sabha by the name Sree Rama Samajam around the 1900s, marking the entry of the Munuganti family into the realm of Carnatic Music in Kakinada. The contribution of the Munuganti Family to the music scene in Kakinada was vast and immeasurable and the lineage of the Munuganti family boasted musicologists and composers too.




Enrolling students from diverse backgrounds, including Nayi Brahmins, females, and males, he diligently instructed them in the Gurukul Paddathi (method). Under this approach, students resided with the guru, who extended provisions of food

and shelter until the completion of their music education.

During that era, the British military boasted popular music bands. Sri. SreeRamulu Panthulu gaaru cultivated a keen interest and fondness for certain instruments employed in British bands, notably the Saxophone, Trumpet, and Mukhveena. He imported these instruments via ships from foreign origins, investing considerable time in mastering them and integrating their use into the realm of Carnatic music.

**Sri. Munuganti Narayana Rao gaaru**, father of Panakala Rao gaaru, is also a Musician and Composer.

**Sri. Munuganti Panakala Rao gaaru** was a composer and one of the important personalities in the music world. He was not only a musician but also a Violinist who had given many concerts in different places. He was the disciple of Sri. Munuganti Sree Ramulu Panthulu gaaru and he had also learned violin from him. He authored and released a pair of music books aimed at aiding both music learners and enthusiasts. These publications, namely "Sangeetha Kruthi Darpanam" and "Swara Varna Sudhanidhi," hold significant value.



శ్రీ

సంగీతకృతిదర్పణము రెండవభాగము

మునుగంటి పానకాలరావు
పాపుపూడి సుబ్బారావు
గార్లచే సమకూర్చబడి

సి. హెచ్చి. కైలాసరావుబ్రదర్సు
వారి కమలా ముద్రాక్షరశాల
యందు ముద్రింపించి

ప్రకటింపఁబడియె.

1916


All Rights reserved    price Rs. 2.

Particularly, "Sangeetha Krithi Darpanam" has emerged as the go-to resource for students preparing for music examinations and forms an integral part of the curriculum. It's noteworthy that all his compositions were exclusively written in Telugu.



Under British Rule, kings of small kingdoms, like Pithapuram, Ramachandrapuram, and Tuni established various educational institutions in Kakinada. Educational institutions such as P R College, Rangaraya Medical College, and Industrial Training Institute (ITI) are the most popular among the institutions established. The Maharajas of Pithapuram had a lot of affinity towards performing arts, especially music and dance. Maharajas of those times used to appoint music teachers in high schools, in this pretext Sri. Panakala Rao gaaru was appointed as a music teacher in the school.

**Munuganti Venkata Rao Panthulu gaaru,** a famous music vidwan, worked as a music lecturer at P R College for B.A. music students. He learned Carnatic music on his own without becoming a disciple of a guru. He gained abundant music knowledge from his father Sree Ramulu Panthulu gaaru while his father was teaching his students. In 1910, Sri. Venkata Rao Panthulu gaaru had constructed a building for Sree Rama Samajam that provided food and shelter to his disciples and trained them in music.



Esteemed musicians and vidwans such as Smt. Seetha & Smt. Anasuya (renowned for folk & classical music), Veena Vidwan Sri. Eemani Sankara Sastry, B.A. music student, and vocalist Sri. Oleti Venkateswarulu were dedicated disciples of Sri. Munuganti Venkata Rao Panthulu gaaru. They underwent musical training in the Gurukula system and achieved recognition as AIR-graded artists.

Sri. Venkata Rao gaaru had performed in various places like Madras, Nagpur, etc. (all over India). Each of his performances stood out as a highlight, earning praise from a multitude of admirers. His profound knowledge of Carnatic music was duly recognized through numerous awards and accolades. Parupalli Ramakrishnayya Panthulu gaaru has felicitated and conferred Sri. Venkata Rao gaaru with the title "Gayaka Samrat" and also decorated with Golden Bracelet (Kankanam).

The Munuganti family contributed a lot to the development of music, learners, and lovers in and around Kakinada to establish Kakinada as an important place of music, they also put a lot of effort into establishing a Gaana Sabha and a magazine for music.

**<u>Sree Rama Samajam</u>** Gaana Sabha was started in 1894 by Sree Ramulu gaaru and a free music coaching school associated with Gaana Sabha. This is the foremost Sabha in Andhra Pradesh. This Sabha celebrates the Navarathri festival for 10 days, all the famous musicians have participated in the festival programs. Venkat Rao Pantulu garu had transformed Sree Rama Samajam into a society and appointed trustees.





**<u>Sangeetha Vidwath Sabha</u>** At the age of 20 years, Sri. Munuganti Sree Ram Murthy gaaru established a sabha named, Sangeetha Vidwath Sabha in collaboration with his friends Sri. kilambi Rangacharyulu gaaru, Peri Subbarao

gaaru, Pidaparthi Venkatanarayana gaaru, with an aim to conduct monthly music concerts. This Sabha has provided a platform for both emerging talents and experienced, prominent artists.

**Gaanakala:** A Magazine for music, *Gaanakala*, was founded in June-1962, by Munuganti Sri Rama Murthy gaaru. It has published musical notifications and various articles related to music for the benefit of aspiring musicians. Articles that delve into music theory, characteristics of raga, notations, composers, various music *sabhas* (organization), artists and other associated works were brought into the light with the magazine's every release. Sri Ram Murthy devoted himself to nurturing Gaanakala and brought it up to international standards with the help of his son Sri. Venkat Rao gaaru.




Like this, the Munuganti family played a decisive and critical role in carrying the Carnatic Music mantle from the old age to the contemporary age by propagating music through Sishya Prasishya, composing music, establishing Gaana Sabha, publishing a few important books, musical journal by publishing monthly music magazine Gaanakala.

This way their contributions are immense and memorable for future generations.

**Yelamanchili M N S V Lakshmi (Maanasa)**
Asst. Professor (C), Telangana Mahila Viswa Viydalayam, Hyderabad, India
PHD Scholar - Vedic Wellness University, Florida, U S A
**Guide: Dr. Smt. Dwaram Lakshmi**

ISBN 978-93-340-4719-6
9 789334 047196 >

# సంగీత సభల కార్యకలాపములు - 'విహారి'

## విశాఖ మ్యూజిక్ అకాడమి, విశాఖపట్నం




"భక్త జ్ఞానానందతీర్థ శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ ఎండోమెంట్ అవార్డు ప్రదానోత్సవం – మార్చి 24వ తేది ఆదివారం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యవంలో "భక్త జ్ఞానానందతీర్థ శ్రీ ఓగిరాల వీరరాఘవశర్మ ఎండోమెంట్ అవార్డు" ప్రదానోత్సవ సభ 24 మార్చి 2024, ఆదివారం జరిగింది. శ్రీమతి భమిడిపాటి లలితమాధవ్ గారికి ఈ అవార్డు ప్రదానం చేశారు. అంతకుముందు జరిగిన సభాకార్యక్రమంలో ముందుగా, యిటీవల కేంద్రప్రభుత్వం వారి "సంగీత నాటక అకాడమీ పురస్కారం" అందుకున్న సునాదసుధానిధి, విదుషీమణి శ్రీమతి మండ సుధారాణి గారిని అకాడమి ఘనంగా సత్కరించింది. ఈ సత్కారాన్ని తమ గురువుల పాదాలకు సభక్తికంగా అందజేసుకుంటున్నానని శ్రీమతి సుధారాణి తమ స్పందనలో తెలియజేశారు. అనంతరం అదేవేదికపై "భక్త జ్ఞానానందతీర్థ ఓగిరాల వీరరాఘవశర్మ ఎండోమెంట్ అవార్డు" ప్రదానం జరిగింది. "మామవతు శ్రీ సరస్వతి" అంటూ ప్రార్థనకృతితో ఆరంభమైన సభాకార్యక్రమంలో కార్యదర్శి శ్రీ యమ్మెస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యిరువురూ శ్రీ బి.ఏ.రాజారావు, మరియు డా. పేరాల, కోశాధికారి శ్రీ వీరఘంట చంద్రశేఖర్, విదుషి శ్రీమతి మండ సుధారాణి, అవార్డు గ్రహీత శ్రీమతి భమిడిపాటి లలిత మాధవ్ గారలు పాల్గొన్నారు. శ్రీమతి లలిత ప్రఖ్యాపనపత్రం అందుకొని "తమగానమే తమస్పందన" అని వినమ్రంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా జరిగిన శ్రీమతి లలిత మాధవ్ గాత్రసంగీతసభ శ్రోతలను చక్కగా ఆకట్టుకుంది. డా. మావుదూరి సత్యనారాయణశర్మ వాయులీనం పైన, శ్రీ సుసరాపు సుబ్రమణ్యం మృదంగంపైన, శ్రీ బంకుపల్లి దుర్గ శ్రీనివాస శర్మ ఘటంపైన సహకరించి సభకు మరింత శ్రావ్యతనందించారు. శుద్ధతోడి రాగంలో శ్రీ పట్నం సుబ్రమణ్య అయ్యర్ రచించిన వర్ణంతో శ్రీమతి లలిత సభను ఆరంభించి అనంతరం మోహనకల్యాణి రాగంలో "సిద్ధివినాయకం సేవేహం" దేవగాంధారి రాగంలో "క్షితిజారమణం", రీతిగౌళ రాగంలో శ్రీ వీరరాఘవ శర్మగారి రచన "నీపదధ్యానము", వారిదే బహుదారి రాగంలో "జ్ఞానభిక్షమిడవే", తరువాత పూర్వీకల్యాణి రాగంలో త్యాగరాజస్వామి రచన "పరిపూర్ణకామ", భైరవి రాగంలో శ్యామశాస్త్రి రచన "సరివెవ్వరమ్మా", కదనకుతూహల రాగంలో "మోహనకృష్ణా" అన్న కృతులను మనోహరంగా ఆలపించారు. కచేరీని ముగిస్తూ శ్రీమతి లలిత తమగురువుగారైన శ్రీ యెమ్మెస్ బాలసుబ్రమణ్య శర్మగారు మిశ్రమాండ్ రాగంలో స్వరపరచిన అన్నమాచార్య రచన "బ్రహ్మమైనవాడు", మరియు రేవతిరాగంలో లాల్గుడి జయరామన్ తిల్లానాలను వినిపించారు. డా.పేరాల సమీక్షతో, అకాడమి తదుపరి కార్యక్రమాల ప్రకటనతో సభ దిగ్విజయంగా ముగిసింది.

**– డా. పేరాల బాలమురళీకృష్ణ (గానకళ విలేకరి)**

# అహోబిలం దేవాలయంలో వినయ్ కృష్ణ వయోలిన్ కచేరి




శ్రీ లక్ష్మీ నర్సింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తేది : 17-03-2024 హైదరాబాద్ నివాసి వినయ్ కృష్ణ వయోలైన్ కచేరి శ్రోతలను ఎంతో ఆకట్టుకుంది.కార్యక్రమం లో నిన్ను కోరి (మోహన రాగం వర్ణం ఆది తాళం), గజాననయుతం (చక్రవాకరాగం ఆది తాళం ముత్తు స్వామి దిక్షితర్), రఘునాయక (హంసధ్వని రాగం, ఆది తాళం త్యాగరాజ స్వామి), సాధించనే (అరభి రాగం, ఆది తాళం, త్యాగరాజ స్వామి), కదిరి నృసింహుడు (అఠాణ రాగం ఆది తాళం), కమలాప్తకుల (బృం దావని రాగం ఆది తాళం, త్యాగరాజ స్వామి) వంటి అంశాలు వినిపించారు.

ఈ కార్యక్రమానికి వెంకటేష్ మృదంగం పై ప్రక్క వాద్య సహకారం చేశారు. అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు కళాకారులను సత్కరించారు.

## మృదంగ విద్వన్మణి కమలాకర్ యోగీశ్ షష్టిపూర్తి మహోత్సవం.



రాజమహేంద్రవరం నివాసి ప్రముఖ మృదంగ వాయిద్య విద్వాంసులు శ్రీయోగీశ్ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంగా గురుపూజోత్సవం శిష్యప్రశిష్య బృందం 16-03-2024న భక్తిశ్రద్ధలతో జరుపు కొన్నది. గుర్రపు బగ్గీలో దంపతులను ఊరేగింపుగ సభావేదికకు తెచ్చి పాదపూజాది కార్యక్రమాలతో సన్మానించారు. నూతన వస్త్రాలు పూలదండలతో ముంచెత్తారు. శాస్త్రనిధి బ్రహ్మశ్రీ విశ్వనాథ గోపాలకృష్ణ శాస్త్రి ఆశీర్వచనాలతో సభ సంపన్నమయింది.

సర్వశ్రీ కొక్కొండ సుబ్రహ్మణ్య శర్మ, అయ్యగారి సత్యప్రసాద్, ఆకొండి శ్రీనివాసరాజారావు, మండపాక నాగలక్ష్మి, గానకళ"సంగీత పత్రిక సంపాదకులు మునుగంటి వెంకటరావు, చేబియ్యం వెంకట్రామయ్య, వీర్రాజు, మారుతీ రఘురామ్ తదితరులు యోగీశ్ సద్గుణాలను ప్రశంసించారు. రెండవ రోజు మర్చి 17 కార్యక్రమంలో శ్రీమతి కె. వందన గాత్ర సంగీత సభజరిగింది. సర్వశ్రీ కొమాండూరి కృష్ణ, కోటిపల్లి రమేశ్, బుద్ధవరపు మారుతీ రఘురామ్ (ఘటం) సహకారం అందించారు. కార్యక్రమం ప్రతిభావంతంగా జరిగింది.

# గాయత్రి మహిళా సంగీత సన్మండలి, గుంటూరు

స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం బృందావన గార్డెన్స్ లోని అన్నమయ్య కళావేదికపై సప్తవింశతి వార్షికోత్సవం 16-3-2024 నుండి 17-3-2024 వరకు రెండు రోజులు చాలా చక్కగా జరిగాయి. మార్చి 16 శనివారం సాయంత్రం 6.15 నిమిషాలకు విశాఖపట్నంకు చెందిన శ్రీమతి వీరఘంట లలితా చంద్రశేఖర్ గారు జ్యోతి ప్రజ్వలనంతో సభ ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా శ్రీ వీర ఘంట చంద్రశేఖర్ మేనేజింగ్ ట్రస్టీ, సద్యోజాతమ్, విశాఖపట్నం పాల్గొన్నారు. గౌరవపురస్కారం ప్రఖ్యాత మృదంగం విద్వాంసులు విద్వాన్ శ్రీ పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్ విజయవాడ వారికి గౌరవ అధ్యక్షులు గాయిత్రి మహిళా సంగీత సన్మండలి పద్మశ్రీ డా. అన్నవరపు రామస్వామి గారి చేతుల మీదుగా జరిగింది.

సభ అనంతరం చెన్నైకి చెందిన నైవేతి శ్రీరంజని సంతాన గోపాలన్ శాస్త్రీయి సంగీత కచేరీ జరిగింది. మొదటగా ముత్తయ్యి భాగవతార్ గారి రచన ఖమాస్ రాగంలో మాటే అనేకీర్తనతో ప్రారంభించి, త్యాగయ్యగారి జగన్మోహిని రాగంలోని శోభిల్లు, దీక్షితార్ గారి అఖిలాండేశ్వరి, ఆనందామృత వర్షిణి అనే కీర్తన ఆలపించారు. ఒక చౌకకాల కీర్తన, తీసుకుని రీతి గౌళ రాగంలో జననీనిన్ను వినా ప్రధానాంశంగా చాలా చక్కగా పాడారు. మృదు మధురమైన గాత్రం, చక్కని స్వరకల్పనతో ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు. ఆ తరువాత పురందరదాసు రచన వెంకటాచల నిలయం, మీరాబాయ్ ఛలో మనగంగా, ఫరజ్ తిల్లానతో కచేరీ ముగిసింది. చెన్నైకిచెందిన సాయి రక్షిత్ వైలిన్ పై, పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్ గారు మృదంగంపై చాలా చక్కగా సహకారం అందించి వారివిద్వత్ ను చాటుకున్నారు.

17-3-2024 ఆదివారం సాయంత్రం వార్షికోత్సవ సభ జరిగింది. గాయిత్రి సంగీత సన్మండలి అధ్యక్షులు డా. పి. విజయ జ్యోతి ప్రజ్వలన, జి. లక్ష్మీ వైష్ణవి ప్రార్ధన తో కార్యక్రమం ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగాజాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ గుంటూరు రీజియన్ డా. భువనగిరి శ్రీకృష్ణవేణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గౌరవ అతిథిగా జస్టిస్ డా. బులుసు శివశంకరరావు పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా కాకినాడకు చెందిన గానకళ సంగీత మాసపత్రిక సంపాదకులు శ్రీమునుగంటి వెంకటరావు సన్మండలి నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఆత్మీయ అతిథిగా సంస్థ గౌరవ అధ్యక్షులు డా. టి. సూర్యకాంతంగారు సన్మండలి తన మానసిక పుత్రిక అని అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

అనంతరం గాయిత్రి మహిళా సంగీత సన్మండలి కార్యవర్గం విజయవాడకు చెందిన కుమారి అంబటి పి. కామాక్షికి స్వర్ణ పతకాన్ని బహూకరించారు. కామాక్షి శాస్త్రీయ సంగీత కచేరీ వైలిన్ పై జరిగింది. హంస ధ్వనిలో వాతాపి, స్వాతి తిరునాళ్ రాగమాలిక, వరాళిలో ఏటి జన్మము, మధ్యమావతిలో అన్నమయ్య రచన అదిగో అల్లదిగో, లాల్ గుడి సింధు భైరవిలో తిల్లానా ఎంతో అవలీలగా, వీనుల విందుగా తనదైన శైలిలో వైలిన్ వాయించి రసజ్ఞుల మన్ననలు పొందింది. మల్లాది శివానంద యశస్వి మృదంగంపై, ఎ.ఎస్.ఆర్.

కౌండిన్య ఘటంపై చక్కగా సహకారం అందించారు.

స్థానిక విద్వాంసులకు గౌరవ పురస్కారం ప్రదానం జరిగింది. సంగీతంలో ఎ. భారతీదేవి, సాహిత్యం సుఖవాసి మల్లిఖార్జున శాస్త్రి, నృత్యం బీరక సురేష్ బాబు, అధ్యాత్మికం డా. దేవినరసింహ దీక్షిత్, సామాజికం శ్రీ చెన్నంశెట్టి రామారావు పురస్కారాలు అందుకున్నారు.

కార్యక్రమానికి లలితా సూపర్ స్పెషాలిటిస్ హాస్పిటల్ వారు ప్రధాన సమర్పకులు. రెండు రోజులు కార్యక్రమాన్ని ప్రధాన కార్యదర్శి యం.వి. శేషురాణి నిర్వహించారు. ఉపాధ్యక్షులు డా. యం. రాజరాజేశ్వరి, మాధవపెద్ది మీనాక్షి, పాటిబండ లలితాదేవి, కార్యదర్శి మంగాదేవి, ఉప కార్యదర్శి యం. మాధవీ కృష్ణ పాల్గొన్నారు

**మాధవపెద్ది మీనాక్షి**












24-3-2024.. హైదరాబాద్ అలకాపురి లోని శృంగేరి శారదా సంస్థానంలో జరిగిన శ్రీ త్యాగరాజ ఆరాధనలో మోదుమూడి సుధాకర్ గారి ఆధ్వర్యంలో పంచరత్న గోష్టి గానం. ఈ కార్యక్రమంలో సర్వశ్రీ పెరవలి జయభాస్కర్, ఈమని లలిత కృష్ణ, ద్విభాష్యం కళ్యాణి, వి. ఎస్. పి.జి.శివాని, యు.వి.మోహన వంశీ తదితరులు పాల్గొన్నారు.

# లాలిత్యం - విదుషి భాస్కర లలిత గారికి సంగీత నీరాజనం



హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ లో శనివారం 23 మార్చ్ 2024 న 'లాలిత్యం' అను శీర్షికన 'హైదరాబాద్ సోదరీమణుల'లో ఒకరైన కుమారి భాస్కర లలిత గారికి సంగీత నీరాజనం అత్యంత హృద్యంగా జరిగినది. ప్రముఖ సంగీత విద్వాంసులు హైదరాబాద్ సోదరులలో ఒకరైన శ్రీ రాఘవాచారి గారు, సితార్ విద్వాంసులైన పాండురంగ ముతాలిక్ గారు, శ్రీ ఓరుగంటి ఆనంద్ మోహన్ గారు, నీతా చంద్రశేఖర్ గారు, ఉమాదేవి గారు మరియు స్థానిక ప్రముఖ సంగీత సభల కార్యవర్గ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

'లాలిత్యం' కార్యక్రమం శ్రీ మల్లెల కాంతి స్వరూప్ కర్ణాటక సంగీత గాత్ర కచ్చేరి తో ప్రారంభమైంది. వారికి సహకారం అందించినవారు వయొలిన్ పై శ్రీ కోలంక సాయి మరియు మృదంగం పై శ్రీ సిహెచ్. రామకృష్ణ. వీరి కచేరీలో శ్రీరాగం వర్ణం, లతాంగి లో మరివేరే దిక్కెవ్వరు, ఆనందభైరవి లో మరివేరే గతి ఎవ్వరమ్మ ఆలపించారు. తదుపరి కాపి నారాయణి లో 'సరస సామ దాన భేద దండ చతుర' అను శ్రీ త్యాగరాజ స్వామి వారి కృతిని ఆలపించారు. ప్రధానాంశముగా కానడ రాగంలోని సుఖిఎవ్వరో అను త్యాగరాజస్వామి వారి కృతిని మనోరంజకంగా ఆలపించారు. తదుపరి 'సంగీత చూడామణి' 'సప్తగిరి సంగీత విద్వన్మణి' శ్రీమతి భాస్కర హరిప్రియ గారు తమ హిందుస్తానీ సంగీత గాత్ర కచ్చేరితో అందరినీ మంత్రముగ్ధుల్ని గావించారు. వారికి హార్మోనియం పై శ్రీ సురేంద్ర భారతి గారు, తబలా పై శ్రీ అనీష్ భారతి గారు చక్కగా సహకరించారు. వారు హిందుస్తాని సంగీతం లోనూ నిష్ణాతులని అతి కొద్దిమందికి తెలుసు. పూరియ ధనశ్రీ రాగంలో ఛోటా ఖయాల్ తీన్ తాల్ లో, బడా






ఖయాల్ ఏక్ తాల్ లో ఎంతో శ్రావ్యంగా గానం చేశారు. తదుపరి కేదార్ రాగంలో ఖయాల్ ను తీన్ తాల్ లో గానం చేసి, చివరగా పట్ దీప్ రాగంలో ఖయాల్ ని తీన్ తాల్ లో సుమధురంగా గానం చేశారు. వారి గానానికి ప్రేక్షకులు భావోద్వేగంతో సంభ్రమాశ్చర్యచకితులయ్యారు.

అరవై వసంతాలకు పైగా కర్ణాటక సంగీత శైలిలో గానం చేస్తున్నప్పటికీ ఆ ఛాయ కనపడకుండా శుద్ధమైన హిందూస్తానీ శైలిలో సునాయాసంగా గానం చేయటం వారి ప్రావీణ్యానికి నిదర్శనం అని హిందుస్తాని సంగీత విద్వాంసులు కొనియాడారు.

భాస్కర లలిత గారికి ఆద్యంతం రసభరితమైన సంగీత నీరాజనాన్ని అర్పించి ఆనందడోలికలూగించారు.

## శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు.




ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని గేదెల వాని పేట కూడలిలో ఉన్న ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్చి 22వ తేదీ సాయంత్రం జరిగిన గాత్ర సంగీత విభావరి లో శ్రీ ఎన్.శివగణేష్( చెన్నై) గాత్రం, శ్రీ విశ్వేశ్ చంద్రశేఖర్ (చెన్నై) వైలన్, శ్రీ బుర్రా శ్రీరామ్ (చెన్నై) మృదంగం, శ్రీ మావుదూరు సూర్య ప్రసాద్ (ఘటం)తో శ్రోతలను తన్మయులను చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ తమ్మినేని సీతారాం గారు ప్రారంభించి, సంగీతం, భగవంతుని చేరడానికి ప్రథమ సోపానమని ప్రసంగించారు. శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం కార్యదర్శి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ బంకుపల్లి దుర్గా శ్రీనివాస శర్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ గవర్నర్ జె.కె.వెంకుబాబు, శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం గౌరవ అధ్యక్షులు పి.ప్రతాప్ కుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేష్ శర్మ, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణమూర్తి, సంగీత విద్వాంసులు శ్రీ మావుదూరు సత్యనారాయణ, ప్రముఖ వేద పండితులు శ్రీ సుసరాపు లక్ష్మీ గణపతి శర్మ,కవి కె.వి.రాజారావు పాల్గొన్నారు. సంగీత కళాకారులను, అతిథులను శ్రీ తమ్మినేని సీతారాం గారు సత్కరించగా, సభాపతి గారిని శ్రీ దుర్గా శ్రీనివాస శర్మ సత్కరించారు

# శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు




శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు వారి నెలవారీ కార్యక్రమంగా ఎస్.ఎ.జయంత్ వేణువాద్య కచేరి 17.3.2024న వారి స్వంత భవనంలో జరిగింది. కీరవాణిరాగంతో కచేరీని ప్రారంభించారు. తగుమాత్రపు రాగాలాపన అనంతరం ముత్తయ్య భాగవతార్ కృతి 'నన్నాదరింపవే'స్వర సహితంగా శ్రుతి శుద్ధంగా వినిపించారు. తదుపరి అఖిలాండేశ్వరి వైవిధ్యభరితమై అలరారింది. రవిచంద్రికలో "నిరవధి సుఖదా" రాగానికి తగ్గ వేగంతో, స్వరప్రస్థారాలతో సమర్పించి, తోడి రాగ ఆలాపన విశేషంగా చేశారు. కుమారి సి.ఎస్. చిన్మయి వయొలిన్ పై శుద్ధమైన రీతిలో బదులిచ్చారు. రాజువెడలె కీర్తన భావపుష్టిగా సాగింది. రఘువంశ-కదనకుతూహలం, కల్యాణి రాగ విస్తృత ప్రదర్శన-ఏతావునరా కీర్తన సుమధురం గా అనిపించింది. ప్రధానాంశంలో సాహిత్య ప్రస్తారం చోటుచేసుకోకపోవడం లోటనిపించింది. సీనియర్ మృదంగ విద్వాంసులు పూన్ గుళం సుబ్రహ్మణ్యన్ మృదంగం సహకారం విశేషమై శోభనిచ్చింది. తన్యావర్తనం చెప్పతగ్గది. కొన్ని లలితశాస్త్రీయ అంశాల తర్వాత కచేరిముగిసింది. గౌరవ అధ్యక్షులు రామరాజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్.గిరిజాశంకర్ పర్యవేక్షణలో కార్యదర్శి కృష్ణకిశోర్ సభాకార్యక్రమం నిర్వహించారు.



అయోధ్య మందిర ప్రాంగణంలో పరమ రామభక్తాగ్రగణ్యులు, వాగ్గేయకారులు శ్రీ త్యాగరాజ స్వామి వారి విగ్రహ స్థాపనకు కృషి చేయవలసినదిగా కేంద్రమంత్రి గౌరవ శ్రీ కిషన్ రెడ్డి గారిని కలసి విజ్ఞాపన అందజేసిన విజ్ఞాన సమితి హైదరాబాద్ అధ్యక్షులు, గాయకులు శ్రీ సూరి వెంకటేశ్వర్లు.



రాకా, రాజమహేంద్రవరం వారి ఆధ్వర్య,నిర్వహణలో 9.4.24సాయంత్రం స్థానిక కంటే దుర్గ వైద్యశాలప్రాంగణంలో విద్వాన్ శిష్టు మధుసూదన్ కు జరిగిన ఉగాది పురస్కార సన్మాన సభ.

# కిన్నెర - శ్రీ క్రోధినామ ఉగాది పురస్కారాలు - బహూకరణ








1. ఉగాది పురస్కార సభను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న శ్రీ రమణాచారి
2. పురస్కారమందుకుంటున్న వేణుగాన విద్వన్మణి జయప్రదా రామమూర్తి
3. పురస్కారమందుకుంటున్న పద్మశ్రీ శ్రీమతి బి. ఉమామహేశ్వరి భాగవతారిణి.

# "స్వరఝరి" 36 వ వార్షికోత్సవం, విజయవాడ



"స్వరఝరి" 36 వ వార్షికోత్సవం, విజయవాడలోని రామకోటి శ్రవణ సదనంలో 25-4-2024 సాయంత్రం వైభవంగా జరిగింది. గానవాద్య వాచస్పతి శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి గారికి స్వరఝరి వార్షిక పురస్కారం, "సునాద సుధానిధి" బిరుదు అందజేసి, సత్కరించటం జరిగింది.

శ్రీ దండమూడి రామమోహనరావు లయవేదిక పక్షాన పద్మశ్రీ దండమూడి సుమతీ రామమోహనరావుగారు శ్రీ కొమాండూరి శేషాద్రి గారికి "లయప్రవీణ" బిరుదాన్ని అందించారు.

అనంతరం శేషాద్రి గారి వాయులీన ఝరి శ్రోతలను ఉర్రూతలూగించింది. వారి కుమారులు శ్రీ కొమాండూరి అనంత శౌరి రాజన్, డా. కొమాండూరి వేంకట కృష్ణ వాయులీనాలపై సహకరించారు.

శ్రీ బి. వి. ఎస్.ప్రసాద్ గారు మృదంగంపైన,శ్రీ ఎం.హరిబాబు గారు ఘటంపైన చక్కని సహకారాలు అందజేశారు.

## శ్రీ కచ్ఛపీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది పురస్కార మహోత్సవం.



క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు గేదెల వాని పేట కూడలిలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. కచ్ఛపీ కళాక్షేత్రం ప్రధాన కార్యదర్శి బంకుపల్లి దుర్గా శ్రీనివాస శర్మ అధ్యక్షతన జరిగిన ఉగాది ఉత్సవం లో ప్రముఖ మృదంగ విద్వాంసులు శ్రీ ధన్వాడ ధర్మారావు గారిని ఉగాది పురస్కారంతో, మృదంగ ''సునాద నిధి'' బిరుదుతో ఘనంగా సత్కరించారు. శ్రీ ధర్మపురి గౌరీశంకర శాస్త్రి గారి పంచాంగ పఠనం అనంతరం ప్రముఖ వాణిజ్య వేత్త జె.జె.మోహనరావు, రొటేరియన్ శ్రీ జె.కె. వెంకుబాబు గార్ల చేతులు మీదుగా ధన్వాడ ధర్మారావు గారికి ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కచ్ఛపీ గౌరవ అధ్యక్షులు పి.ప్రతాప్ కుమార్, కవి కె.వి.రాజారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ధన్వాడ ధర్మారావు గారి మృదంగ నాద కచేరీ ఆద్యంతం శ్రోతలను తన్మయులను చేసింది.

## రోటరీ మ్యూజిక్ అకాడెమీలో వేసవి సంగీత శిక్షణా శిబిరం ప్రారంభం




విజయనగరం కొత్తగ్రాహారంలో గల రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ నిర్వహణలో వేసవి శిక్షణా శిబిరం గురువారం ఉదయం ప్రారంభం అయ్యింది. గౌరవాధ్యక్షులు డాక్టర్ డి.వి. శ్రీకాంత్ మాట్లాడుతూ సంగీతం నేర్చుకోవడం వల్ల చదువులో బాగా రాణిస్తారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలకు నామమాత్రపు రుసుముతో 40రోజుల పాటు ఈ వేసవి సంగీత శిక్షణా వుంటుందని ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖరరావు తెలియజేశారు. అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం వల్ల పిల్లలకు క్రమశిక్షణ అలవడుతుందని, అకాడమీలో గాత్రం, వయొలిన్, గిటార్, కీబోర్డ్, నామసంకీర్తనం మొదలైన విభాగాలలో నిష్ణాతులైన గురువులచే రోజూ ఉదయం 7నుండి 9 వరకు అకాడమీలో శిక్షణ వుంటుందని. వివరాలకు 9441042236 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యాపకులు బాలాజీ స్వామి, రవికుమార్, శిరీష, భానుహర్ష, హారిక, శారద, వంశీకృష్ణ,నిర్మల, విద్యార్థులు, తల్లిదండ్రులు, రోటరియన్లు పాల్గొన్నారు..........

డాక్టర్ మండపాక రవి, ప్రిన్సిపాల్ రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ విజయనగరం

# ఐ.వి.ఎల్. శాస్త్రి సంగీత సమితి. నూతన శాస్త్రీయ సంగీత సంస్థ ప్రారంభం



జ్యోతిని వెలిగించి నూతన సంగీత సంస్థను ప్రారంభిస్తున్న దృశ్యం

విశాఖ ద్వారకానగర్ శంకరమఠంలో ప్రముఖుల సమక్షంలో ఐ.వి.ఎల్. శాస్త్రి సంగీత సమితి నూతన శాస్త్రీయ సంగీత సంస్థ ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాభారతి కార్యదర్శి డాక్టర్ జి.ఆర్.కే. ప్రసాద్ జ్యోతిని వెలిగించి నూతన సంగీత సంస్థను ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ విశాఖలో సంగీత జనకులం స్థాపించి తద్వారా శాస్త్రీయ సంగీత వైభవానికి స్వర్గీయ ఐ.వి.ఎల్. శాస్త్రి చేసినటువంటి మహోన్నతమైన శాస్త్రీయ సంగీత సేవలను ప్రస్తుతించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన శంకరమఠం అధ్యక్షులు డాక్టర్ టి రవిరాజు మాట్లాడుతూ స్వర్గీయ ఐవిఎల్ శాస్త్రి సంగీత జనకులం అనే సంగీత పాఠశాలను స్థాపించి వందలాది మందికి శాస్త్రీయ సంగీతం పై చక్కని అవగాహన కల్పించిన ఘనత ఒక్క శాస్త్రి గారికె దక్కుతుందన్నారు. గౌరవ అతిథులుగా పి గోపాలరావు, కె. సరస్వతీ విద్యార్థి, ప్రత్యేక ఆహ్వానితులుగా మృదంగ విద్వన్మణి వి.వి రమణమూర్తి, డి. త్యాగరాజు, వివిబి శంకరం, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం. వి రాజశేఖర్ తదితరులు పాల్గొని దివంగత ఐవిఎల్ శాస్త్రి గారి శాస్త్రీయ సంగీత సేవలను కొనియాడారు.

కార్యక్రమంలో ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి గౌరవ అధ్యక్షులు ఐ. రామచంద్రమూర్తి, అధ్యక్షులు ఆకొండి వెంకటరావు, కార్యదర్శి పి జగన్ మోహనరావు, కోశాధికారి జి మధుబాబు పాల్గొన్నారు. సంగీత సంస్థకు సంబంధించిన శిష్య బృందం త్యాగరాజ స్వామివారి సంకీర్తనలు మధురంగా ఆలపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.

# ఒంగోలు నగరంలో శ్రీరామనవమి సంగీత కార్యక్రమాలు



ఒంగోలు నగరంలో సీతారామపురం మామిడి పాలెం కొండ మీద ఉన్న శ్రీ సీతారామస్వామి దేవస్థానం నందు శ్రీ సీతారామ స్వామి దేవాలయ సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలలో భాగంగా 14.4.24న రాత్రి కేశవ స్వామి పేట శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానము నుండి శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం వరకు 25 నాదస్వరములు 25 డోళ్ళు తో ఊరేగింపు దృశ్యం.

**-మద్దులూరి శ్రీనివాసులు,** ప్రధాన కార్యదర్శి

# ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్, విజయనగరం







ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ విజయనగరం 673వ కార్యక్రమం సంస్థ కార్యాలయం కొత్తపేటలో శనివారం సాయంత్రం నిర్వహించిన దీక్షితార్ 249వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గాత్రకచేరీ అందరినీ అలరించింది.... మొకర మహేశ్వర రావు గాత్రకచేరి కి వయోలిన్ పై వరుణ్ సాయి, మృదంగంపై శివకుమార్, సహకారం అందించారు. సంస్థ కార్యదర్శి డాక్టర్ మండపాక రవి, సభ్యులు దీక్షితార్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. కార్యదర్శి రవి వివరిస్తూ సంగీత త్రిమూర్తులలో ఒకరైన దీక్షితార్ అనేక మంత్ర సంబంధమైన కృతులు, నోటు స్వరాలు, నవగ్రహ కృతులు ఇత్యాది కృతులు రచించారని, ఆయన జీవిత విశేషాలు కూడా తెలియజేశారు. ఇక మహేశ్వర రావు తన కచేరీని దేవమనోహరి రాగంలో శ్రీ గణనాథం భజరే అనే గీతంతో ప్రారంభించి డాక్టర్ యనమండ్ర శ్రీనివాస శర్మ గారు దీక్షితార్ పై రచించిన శ్లోకాన్ని నాట రాగంలో ఆలపిస్తూ మహాగణపతిమ్ అనే కృతిని ఆలపించారు. కామాక్షి, మణిరంగ్ రాగంలో మామవ పట్టాభిరామ, షణ్ముఖప్రియ రాగంలో సిద్ధివినాయకం ప్రధాన అంశంగా పాడి దానిలో నెరవు, స్వరకల్పన విశేషంగా చేసారు. యం.శివకుమార్ మృదంగ తన్యావర్తనం అందరినీ అలరించింది. రామచంద్రం, ఇత్యాది కృతుల గానం చేసి అందరి మన్ననలు పొందారు. ప్రక్కవాద్యాలు ధీటుగా సహకారం అందించారు. సభ్యులు పద్మావతీ శారద, ధన్వాడ సుధాకర్, యామిజాల సన్యాసిరావు, మోహనరావు ఇంకా సంగీతాభిమానులు, విద్యార్థులు శ్రోతలు విశేషంగా పాల్గొన్నారు. దూసి శివరాం శర్మ, ధవళ సర్వేశ్వర రావు, టి. మహేశ్వర రావు కార్యక్రమాన్ని సమర్పించారు. 674 వ కార్యక్రమం ఈనెల 27న ఢిల్లీ కి చెందిన సంతోష్ నెహెర్ బృందం హిందూస్తానీ కచేరీ వుంటుంది.

**డాక్టర్ మండపాక రవి**

కార్యదర్శి ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్

విజయనగరం.

# సరస్వతీ గానసభ, కాకినాడ




సరస్వతీ గానసభ కాకినాడ ఆధ్వర్యంలో 18.3.24 న శ్రీ డా. కొమరవోలు శివప్రసాద్-గళమురళి. శ్రీ పెరవలి నందకుమార్-వైలన్; శ్రీ రాయప్రోలు సుధాకర్-వీణ; కె.సద్గురు చరణ్-మృదంగం; శ్రీ జి.వెంకటేశ్-మోర్సింగ్.




సరస్వతీ గానసభ, కాకినాడ లో19.3.24 న శ్రీమతి చాగంటి రమ్యకిరణ్మయి-గాత్రం; శ్రీమతి మంథా శ్రీరమ్య- వైలన్; శ్రీ సద్గురుచరణ్- మృదంగం.




సరస్వతీ గానసభలో 20.3.24న శ్రీ పేరి త్యాగరాజు - వైలన్; శ్రీ ప్రమోద్ ఉమాపతి-వేణువు జుగల్ బంది కార్యక్రమం. శ్రీరామకృష్ణ - మృదంగం; శ్రీ ఎన్.ఉదయ్ కుమార్-తబల.



సరస్వతీ గానసభ కాకినాడ ఆధ్వర్యంలో 21.3.24న శ్రీ మాధవ వర్మ పద్యనాటకం.

# శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం-గుంటూరు.




శ్రీ త్యాగరాజ సాంస్కృతిక సంఘం, గుంటూరు. ఆధ్వర్యంలో 28.4.2024 న విద్వాన్ మల్లాది రవి సంతానం కుమారి సింధు రాగేశ్వరి గాత్రం, శివానంద యశస్వి మృదంగం –ఏ. కామాక్షి వయొలిన్ కార్యక్రమం ప్రతిభావంతంగా జరిగింది.

పునాది బాగుంది. మరింత సాధనతో మంచి భవిష్యత్ ఉంటుంది ఈ చిరంజీవులకి. నాసికాభూషణి వంటి వివాది మేళకర్త రాగం ఆలాపన, స్వరకల్పన చేసి పాడటం ప్రజ్ఞతో కూడిన పని. చిన్న పల్లవిని కూడా త్రికాలం చేసి పాడింది.తోడిరాగ వర్ణంతో ప్రారంభించి, శ్రీమహాగణపతి–శంకరాభరణం,ఆనందభైరవిలో కమలాంబా, శ్రీరామ–నాసికాభూషణి,ఎంతముద్దో, పాలించు కామాక్షి వంటి అంశాలు చురుకుగా వినిపించారు. మృదంగం–వైలిన్ సమ ఉజ్జీలుగా సహకరించారు. ఎవరికైవారు ఢీ అంటే ఢీ అన్నట్లుగా కచేరి సాగింది. సెక్రటరీ శ్రీ కృష్ణ కిషోర్ గారి నేతృత్వంలో జయప్రదంగా కార్యక్రమం ముగిసింది.

**– యస్. గిరిజా శంకర్**

# శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం



శ్రీ సంగమేశ్వర సంగీత సమాఖ్య, పిఠాపురం. వారి ఆధ్వర్యంలో శ్రీ చెలికాని భావనరావు సభా సదన్, శ్రీ సూర్యరాయ విద్యానంద గ్రంథాలయమునందు విద్వాన్ శ్రీ భైరవభట్ల వేంకట సుబ్రహ్మణ్య శర్మ వేణు గాన సంగీత కచేరి అలరించింది.

వీరు మోహన వర్ణంతో ప్రారంభించి, తరువాత నాట రాగంలో స్వామినాథ, అభేరి రాగంలో నగుమోము మరియు అన్నమాచార్య, రామదాసు మొదలైన వాగ్గేయకారుల కీర్తనలు వినిపించి శ్రోతలను మైమరిపించారు.

వయోలిన్ పై విద్వాన్ శ్రీ పెరవలి నంద కుమార్, గుంటూరు, మృదంగం పై విద్వాన్ శ్రీ మహాదాసు ఏడుకొండలు, విజయనగరం చక్కటి సహకారాన్ని అందించి కచేరీని రక్తి కట్టించారు.

ఈ కార్యక్రమం ప్రఖ్యాత వేణువిద్వాంసులు పద్మశ్రీ, సంగీత కళానిధి ఎన్. రమణి గారికి అంకితమివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం శ్రీ శ్రీనివాస బుక్స్ & స్టేషనరీ, పిఠాపురం, శ్రీమతి సి.హెచ్. వేంకట గాయత్రి, పిఠాపురం, శ్రీ హరి సత్యనారాయణ శర్మ, కాకినాడ వారి సౌజన్యంతో జరిగింది.

కార్యక్రమానికి శ్రీ గట్టి శ్రీ కృష్ణ దేవరాయలు, వి.గాయత్రి, కె.భాగ్యం, పి.సత్యనారాయణ, రాజ్ కుమార్, కె. శంకర్రావు, డా. ముళ్లపూడి నాగేశ్వరరావు, ఎమ్.వి.జి. కృష్ణంరాజు, వక్కలంక రామకృష్ణ, మన్మధరావు, మనోహర్, అప్పారావు మరియు సంగీత ప్రియులు హాజరైనారు.




12.4.24 న శ్రీత్యాగరాజ సంగీత విద్యాపీఠం, మచిలీపట్నం ఆధ్వర్యంలో విష్ణుభట్ల సోదరీమణుల గాత్రయుగళ కచేరి.

## గాయత్రి మహిళా సంగీత సన్మండలి – గుంటూరు

స్థానిక శ్రీ త్యాగరాజస్వామి కళావేదిక లక్ష్మీపురంలో భక్త జ్ఞానానంద తీర్థ (శ్రీ ఓగిరాల వీర రాఘవశర్మ) జయంతి మహోత్సవంలో శ్రీ భక్త జ్ఞానానంద తీర్థ మెమొరియల్ అవార్డు ప్రదానం గానకళా ప్రవీణ, డా. దుడ్డు రాధిక గారికి 21-04-2024 సాయంత్రం 6.30 గం.లకు జరిగింది. సభకు జ్యోతి ప్రజ్వలన శ్రీమతి మరిగ విజయలక్ష్మి డైరక్టర్ ఏ.పి. స్టేట్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమి వారి చేత జరిగింది. ముఖ్య అతిథిగా డా. టి. చంద్రశేఖర రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆత్మీయ అతిథిగా శ్రీ ఓగిరాల వీర రాఘవశర్మ కుమారులు శ్రీ ఓగిరాల రామకృష్ణ పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం అనంతరం డా. దుడ్డు రాధికగారి శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది. అభోగి రాగంలో ఎవరి బోధతో కచేరీ ప్రారంభంకాగా చక్రవాకంలో గజానన,సారమతిలో మోక్షముగలదా, వలజిలో భక్తజ్ఞానానంద తీర్థ రచన శ్రీగాయిత్రి, వసంతలో తరుణమిదె, బిలహరిలో పరిదాన మిచ్చితే, ప్రధానంశంగా కల్యాణిలో నిధిచాల సుఖమా పాడగా మృదంగ సహకారం అందించిన శ్రీ కల్యాణి రామ్, ఘటం సహకారం అందించిన శ్రీహరి బాబు పోటాపోటీగా వాయించారు. వైలిన్ సహకారం అందించిన శ్రీమతి దుర్గాభవాని ఎంతో చక్కగా వాయించారు. సభలో ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు.

ఈ కార్యక్రమాన్ని డా. టి. చంద్రశేఖర రెడ్డి, డా. రామరాజు శ్రీనివాసరావు, సమర్పించారు. ప్రధాన కార్యదర్శి యం.వై. శేషురాణి, కార్యదర్శి మంగ, శ్రీమతి కవిత, శ్రీమతి మాధవపెద్ది మీనాక్షి సభను నిర్వహించారు.

**శ్రీమతి మాధవపెద్ది మీనాక్షి**

## సంగీత లహరి




సంగీత లహరి నెల వారి సంగీత సభ లో ఏప్రిల్ నెల కార్యక్రమంగా రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ గాడిల్లి కనకరాజు గారి సాక్సోఫోన్ కచేరి జరిగింది. నవరాగ మాలిక వర్ణం తో కార్యక్రమం ప్రారంభించి, వరుసగా వాతాపి గణపతిం భజే (హంసధ్వని), సీతమ్మ మాయమ్మ (వసంత), వాసుదేవయని (కల్యాణి) జనరంజకంగా వాయించారు.

నీదు చరణములే(సింహేంద్ర మధ్యమం), రఘువంశ సుధాంబుది చంద్ర (కదనకుతూహాలం). అభోగిలో మనసునిల్ప శక్తిలేకపోతే అనంతరం తన్యావర్తనం రంజకంగా సాగింది. ఈ కచేరి కి వయొలిన్ పై శ్రీ కొక్కొండ సూర్య సుబ్రమణ్యం గారు సాక్సోఫోన్ తో ధీటుగా వాయించారు. ఏడిద సత్యనారాయణ, తొవంగి శివ గారలు డోలుపై సహకరించారు.

# వాయులీన విద్వన్మణి జనగం అన్నాజీరావు సంస్మరణ సభ





కీర్తిశేషులు శ్రీ జనగం అన్నాజీ రావు గారి మూడవ వర్ధంతిని ఏప్రిల్ నెల 14వ తారీఖున విజయనగరంలోని విజ్ఞాన భారతి స్కూల్లో నిర్వహించడం జరిగింది. సంస్మరణ సభలో ముఖ్య అతిథులుగా శ్రీ బి నారాయణరావు (ఈవో భారతీయ విద్యా కేంద్రం, విశాఖపట్నం), అతిథులుగా శ్రీమతి బి. అనురాధ పరశురాం (విశ్రాంత అధ్యక్షులు మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల విజయనగరం), గౌరవ అతిథులుగా శ్రీ ద్వారం సత్యనారాయణ రావు (విశ్రాంత నిలయ విద్వాంసులు టాప్ గ్రేడ్ కళాకారులు హైదరాబాదు), శ్రీ డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి గారు (విశ్రాంత నిలయ విద్వాంసులు విశాఖపట్నం టాప్ గ్రేడ్ కళాకారులు) పాల్గొన్నారు.

మొదట అతిథులు శ్రీ జనగం అన్నాజీ రావు గారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. తరువాత శ్రీ జనగం అన్నాజీరావు గారి స్వీయ రచన అమ్మ నన్ను బ్రోవుమా అను ఆదితాళంలో, తోడి రాగ కీర్తనను నాన్నగారి శిష్యురాలైన శ్రీమతి యు జయలక్ష్మి ధర్మారావు (విశాఖపట్నం) ప్రార్థన గీతంగా ఆలపించారు. తదుపరి సభా కార్యక్రమం జరిగినది అన్నాజీ రావు గారితో వారికి ఉన్నటువంటి సాన్నిహిత్యాన్ని, గత స్మృతులను తెలియజేశారు.

తర్వాత శ్రీ ద్వారం సత్యనారాయణ రావు గారి వయొలిన్ సోలో కచేరి నిర్వహించడం జరిగింది, వారికి ప్రక్క వాద్యముగా డాక్టర్ వంకాయల వెంకటరమణమూర్తి మృదంగంపై సహకరించారు,





సహకార వాద్యములుగా వయోలిన్ పై అన్నాజీరావు గారి శిష్యులు శ్రీ మహాదాసు శ్యామ నీలాద్రి రావు (విజయనగరం) మరియు శ్రీ మావుడూరి సూర్యప్రసాద్ రావు (ఘటం–ఆముదాలవలస) సహకరించారు. కార్యక్రమమునకు శ్రీ ద్వారం దుర్గాప్రసాద్ రావు, శ్రీ చాగంటి కొండల రావు, మరియు శ్రీ బి ఏ నారాయణ రావు మొదలగు పెద్దలు వచ్చి వీక్షించారు. ఎంతో చక్కగా జరిగింది.

సంస్మరణ సభ కార్యక్రమం మరియు సంగీత సభాకార్యక్రమం మొత్తం అంతటిని శిష్యులైనటువంటి శ్రీ దేవేంద్రనాథ్ (చెన్నై) మరియు పైడిరాజు (భీమవరం) నిర్వహించారు మరియు కార్యక్రమానికి శిష్య ప్రశిష్యులు అందరు దూర ప్రాంతాల నుండి కూడా వచ్చి నివాళులర్పించారు. కార్యక్రమం విజయవంతమవటానికిసహకరించారు.

# డాక్టర్ మండపాక రవికి మృదంగం లో టాప్ గ్రేడ్



విజయనగరం పట్టణానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసుడు డాక్టర్ మండపాక రవికి ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం నుండి మృదంగం విభాగంలో ఉన్నత శ్రేణి (టాప్ గ్రేడ్) విద్వాంసునిగా ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ఆకాశవాణి కేంద్ర సంచాలకులు పి.వి.రాంగోపాల్, ఢిల్లీ నుండి ఎంపిక కాబడిన ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చి అభినందించారు. డాక్టర్ మండపాక రవి ప్రస్తుతం రోటరీ క్లబ్ విజయనగరం కమ్యూనిటీ ప్రాజెక్టు లో భాగంగా ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడపడుతున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీకి ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్నారు. అలాగే 1958 సం.లో స్థాపించబడిన ఫ్రెండ్స్ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ కి గత 12 సంవత్సరాలుగా కార్యదర్శిగా ఉంటూ విజయనగర సంగీత వైభవానికి తన వంతు కృషిచేస్తున్నారు. వీరి తాతగారు మండపాక రామశాస్త్రి గారిచే మఠం వీధిలో నిర్మితమైన నవగ్రహ ఆలయానికి ధర్మకర్తలలో ఒకరు. ఆలయ ప్రాంగణములో అనేక సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. అనేక మంది కళాకారులను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. స్థానిక అయ్యాకోనేరు చెరువులో ఏర్పాటు చేసిన ఆదిభట్ల నారాయణదాస కళా ప్రాంగణం రావడానికి కృషి చేసిన వారిలో ఒకరు. ఆయనకు టాప్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా అనేకమంది పురప్రముఖులు, సంగీత విద్వాంసులు, కళాభిమానులు ప్రసంశలు అందజేశారు......

**– గానకళ ప్రత్యేక విలేఖరి**

# విశాఖ మ్యూజిక్ అకాడమి – విశాఖపట్నం
## ప్రముఖవాగ్గేయకారులు, పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళికృష్ణ సంగీతప్రపంచానికి అందించిన రచనలపై గాత్రసంగీత పోటీలు

విశాఖ మ్యూజిక్ అకాడమి ప్రతియేటా ప్రముఖ వాగ్గేయకారులు **పద్మవిభూషణ్ డా. మంగళంపల్లి బాలమురళికృష్ణ** జన్మదినాన ఆయనకు గౌరవ సూచకంగా ప్రత్యేకంగా ఒక సంగీతసభను నిర్వహిస్తూ వస్తోందని రసజ్ఞులకూ విశాఖవాసులకూ విదితమే.

అంతటి గొప్పవాగ్గేయకారులూ, సంగీతవిద్వాంసులూ, గానదురంధరూలూ, వివిధ సంగీతవాద్యనిపుణులూ, అనేక అపూర్వరాగాల సృష్టికర్త అయిన మహోన్నతమైన తెలుగువానికి తగినవిధంగా నివాళుల నర్పించాలంటే, అంతమాత్ర ప్రయత్నం సరిపోదని అకాడమి భావించింది. సంగీతప్రపంచంలోనే అంతటి జ్ఞానఖని, వాగ్గేయకారుడూ, సంగీతనిధి, మరొకరు జన్మించలేదంటే అతిశయోక్తి కానేరదు.

అందువలన, ఆ వాగ్గేయకారుని రచనలు కేవలం పుస్తకాలకో, సిడిలకో పరిమితమైపోకుండా, భవిష్య తరాలకు అందజేసే ప్రయత్నంగా ప్రస్తుతతరం సంగీతకళాకారులద్వారా ఆ గొప్పరచనలకు ప్రాముఖ్యతను సంతరింపజేస్తూ, ప్రాచుర్యాన్ని సమకూర్చడానికి అకాడమి ఒక ప్రణాళికను రూపొందించుకుంది.

ఆ బాధ్యతను అకాడమీ ఆనందంగా స్వీకరిస్తూ, ప్రణాళికలో భాగంగా బాలమురళికృష్ణ రచించి గానం చేసిన వివిధ సంగీత ప్రక్రియలపై మొట్టమొదట **'గాత్రసంగీతపోటీలను'** నిర్వహిస్తోంది. కళాకారుల వయసు ప్రాతిపదికపై ఈ క్రింద సూచించిన విధంగా **'నాలుగు విభాగాలలో'** పోటీలు నిర్వహించడం జరుగుతుంది. పోటీదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ, విశాఖకు బయటనుండే పోటీదారుల సదుపాయంకోసమై అకాడమీ ప్రత్యక్షంగా వేదికపైననేగాక, అంతర్జాల మాధ్యమంలోకూడా పోటీని నిర్వహించదలచింది. ముందుముందు ప్రోత్సాహాన్ని అందించే విధంగా ఆకర్షణీయమైన నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికట్లను విజేతలకు అందిస్తోంది అకాడమి.

ఈ పోటీలు రానున్న **జూన్ 28–30 తేదీలలో** నిర్వహిస్తూ, బహుమతులను **బాలమురళికృష్ణ జన్మదినమైన జూలై 6వ తేదీన (6.7.2024)** స్థానిక **కళాభారతి** ఆడిటోరియంలో జరుగబోయే ప్రత్యేక సమావేశంలో అందించడం జరుగుతుంది.

విశాఖపట్నం — **యెమ్మెస్ శ్రీనివాస్**

30.04.2024 — కార్యదర్శి

## వాగ్గేయకారులు డా. మంగళంపల్లి బాలమురళికృష్ణ రచనలపై విశాఖ మ్యూజిక్ అకాడమి నిర్వహిస్తున్న గాత్రసంగీత పోటీ వివరాలు

**మొదటివిభాగము**

12–18 సం. వయస్సువారికి
ఒకవర్ణము – ఒకకీర్తన –10 ని. సమయము

**రెండవ విభాగము**

18–25 సం. వయస్సువారికి
ఒక మేళకర్తరాగ కీర్తన – ఒక తిల్లానా
15 ని. సమయము

**మూడవ విభాగము**

18–25 సం. వయస్సువారికి
మనోధర్మంతో కూడిన ఒక కీర్తన – ఒక తిల్లానా
20 ని. సమయము

**నాల్గవ విభాగము**

25–35 సం. వయస్సువారికి
బాలమురళికృష్ణ సృష్టించిన రాగంలో
రాగం–తానం–పల్లవి 30 ని. సమయము

పోటీలన్నీ యీక్రింది చిరునామాలో జరుగుతాయి

**CA చంద్రశేఖర్ వీరఘంట గారినివాసం** (సద్యోజాతం ట్రస్టు నిర్వాహకులు),
6–20–8, ఈస్ట్ పాయింట్ కోలనీ, విశాఖపట్నం 530017

**దరఖాస్తులు పంపుటకు చివరితేది : 18–06–2024**

**పోటీలు జరుగు తేదీలు జూన్ 28–30, 2024**

**సమయం – 09.30am – 12.45pm మరియు 03.00 pm – 06.15pm**

వీలైనంతవరకూ పోటీదారుల సౌకర్యార్థం వారికి నిర్దేశించిన సమయం ముందుగా తెలియజేయడం జరుగుతుంది.

**వయసు నిర్ధారణకు ఆధార్ కార్డు నకలును అందించాలి.**
**ప్రవేశరుసుము 200/- State Bank of India, MVP Colony Branch SB A/C 10025546151 IFSC SBIN0004158 కు నేరుగాకాని, Paytm or Google Pay ద్వారా పంపించవచ్చు.**

**దరఖాస్తులు పంపించవలసిన చిరునామా**

**Sri A. Bhujangarao**, Jt. Secretary VMA, 402-Suryanarasimha Residency, 43-23-4/17, Dondaparty, Venkataraju Nagar. Visakhapatnam - 530016

"మెయిల్" ద్వారా పంపదలచిన అభ్యర్థులు brayyagari@rediffmail.com or visakhamusic@gmail.comకు పంపించవచ్చు.

**Contact Phone Numbers : 9440592636, 9440132213**

## నగదు బహుమతుల వివరాలు

**మొదటి విభాగము : 5000, 3000, 2000**
**రెండవ విభాగము : 5000, 3000, 2000**
**మూడవ విభాగము :8000, 5000, 3000**
**నాల్గవ విభాగము : 10000, 6000, 4000**

పోటీదారుల ప్రదర్శన స్థాయిని అనుసరించి బహుమతుల సంఖ్య పెరిగే అవకాశముంది. పోటీలు ముగిశాక అన్నివిభాగముల విజేతలకు 06–07–2024 శనివారంనాడు స్థానిక కళాభారతి ఆడిటోరియం వేదికపై తమప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుంది.

# MUSIC COMPETITIONS ON THE COMPOSITIONS OF *PADMAVIBHUSHAN* AND *VAGGEYAKARA* Dr. MANGALAMPALLI BALAMURALI KRISHNA

The Musicians and Connoisseurs of Carnatik Music are aware that VISAKHA MUSIC ACADEMY has been regularly organising a concert on every Birthday of Dr.MBK as grateful homage to the Maestro.

The Academy feels that it is not a sufficient tribute for his legendary stature as a Musician, Multi-Instrumentalist, Vaggeyakara and Apoorva Raag-Karta. He was the genius par-excellence ever born in the world of Carnatic Music.

Visakha Music Academy has decided to shoulder the responsibility of popularizing the Compositions of MBK like his Varnams, Kritis, Thillanas etc amongst the upcoming musicians and thereby make them available for *Rasikas* to enjoy.

Towards this pursuit, Music Competitions will be conducted in various formats for participants in different age groups – as given in the attached sheet. **As a step towards larger participation, that we will be conducting the competitions online for those who live outside Visakhapatnam besides physical participation.**

Inspiring cash Awards, Mementos and Certificates of Merit will be awarded to the toppers in each category.

**The competitions will be conducted from June 28-30 and Awards presented on the birthday of Dr MBK falling on July 6, 2024.**

Candidates winning the top rank in all categories, will be given an opportunity to perform on the MBK Birthday falling on July 6,2024 at Kala Bharathi A.C.Auditorium, Pithapuram Colony, Visakhapatnam.

## MUSIC COMPETITIONS ON COMPOSITIONS OF Dr. BALAMURALI KRISHNA

**Category: 1-Age 12 to 18 yrs.**
One Varnam
One Kirtana
Total duration – 10 min.

**Category: 2-Age 18 to 25 yrs**
One Kirtana composed in Melakarta Raaga and one Thillana
Total duration – 15 min.

**Category: 3 - Age 18 to 25 yrs**
One Kirtana with Manodharma and One Thillana
Total duration – 20 min.

**Category: 4- Age 20 to 35 yrs.**
RTP in the Ragas created by MBK.
Duration – 30 min.

**Venue for the Competitions**
**Residence of CA V. Chandra Sekhar**
Managing Trustee - SadyoJatam Trust, 6-20-8, East Point Colony, Visakhapatnam – 530 017

**Dates of Competitions : June 28- 30, 2024**
**Last date for Receiving the Entries : 18-6-2024**
Timings : 09.30a.m - 12.45 p.m & 3 p.m.- 6.15 p.m.
The dates and timings will be intimated to the participants well in advance.

Rules : 1) Copy of Aadhar card which serves as age proof.
2) Entry fees of Rs.200 is to be sent favouring Visakha Music Academy, SB Account No.10025546151, Sate Bank of India, MVP Colony Branch, Visakhapatam. IFSC SBIN0004158.
Alternately it may be sent through Paytm or Google Pay.

Applications may be sent to the following address
**Sri A. Bhujangarao,** Jt. Secretary VMA
402-Suryanarasimha Residency, 43-23-4/17 Dondaparty, Venkataraju Nagar.
Visakhapatnam - 530016
brayyagari@rediffmail.com or visakhamusic@gmail.com
**Contact phone numbers : 94405 92636, 94401 32213**

## Details of Cash Awards

**Category - 1 :** 5000, 3000, 2000 **Category -2 :** 5000, 3000, 2000
**Category -3 :** 8000, 5000, 3000 **Category-4 :** 10000, 6000, 4000

**Based on the number of entries, there is every scope to increase the number of prizes.**

**We also give an opportunity for the topper in each of the Categories to showcase their talent in the Award function on July 6, 2023 at Kala Bharathi Auditorium, Visakhapatnam.**

INSTRUCTIONS TO THE PARTICIPANTS

1. All the participants are required to report at least 30 minutes ahead of the starting time of their respective time slots ( including online participants ).
2. All the participants to wear the traditional dress.
3. Those participants who have participated in the same competitions last year would be asked by the Judges to sing any one of the items they have presented in the competitions last year. After this item, participants may present their choice of items for this year's competitions. Both would be considered for assessment for evaluation of this competition.
4. This is aimed at popularizing more number of items of MBK.
5. All participants should render the Varnam / Keertana / Thillana without referring to the script.
6. Judges decision will be final in respect of award of prizes and no review or discussion will be entertained.

**SPECIAL INSTRUCTIONS TO THE ONLINE PARTICIPANTS**

1. All the participants are required to download JioMeet App in their devices, be it a Cell phone, TAB or LAPTOP.
2. We will share the link for login and Password.
3. The devices shall be kept stationery at one place without moving it. The devise should be positioned in such a way that the participant shall be seen completely in sitting posture.
4. Sruti Box or Tamura should be kept away from the device so that there is no interference with audio quality. However, the Sruti should be auditable along with the rendition.
5. All the participants shall login at the start time of their respective time slots.
6. Audio shall be kept in mute till such time they are asked to sing.
7. Avoid all possible disturbances and people going around when the completion is under progress..
8. Make sure the internet connections are live and there is power backup.
9. Organizers shall not be responsible for poor video / audio quality at your end and failure of power / internet.

Visakhapatnam
April 30, 2024

M.S.Srinivas
Secretary
Visakha Music Academy




సనాతనధర్మచారిటబుల్ ట్రస్ట్ నుండి శ్రీరామనవమి
ప్రతిభా పురస్కారం స్వీకరించిన అనంతపురం
త్యాగరాజ సంగీతసభ సంస్థాపకులు శ్రీ ఉతార్కర్.



డాక్టర్ దుడ్డు రాధికను సత్కరిస్తున్న
గాయత్రి మహిళా సన్మండలి నిర్వాహకులు




గాయత్రీ మహిళా సంగీత సన్మండలి, గుంటూరులో
21-04-2024 న సంగీత కచేరీ చేసిన
విదుషి శ్రీమతి డా. దుడ్డు రాధిక.



క్లీవ్ లాండ్- త్యాగరాజ ఆరాధన 2024 లో
"కళారత్న" అవార్డ్ స్వీకరించిన
విద్వాన్ అభిలాష్ గిరిప్రసాద్, చెన్నై.



16-03-2024 న ప్రముఖ మృదంగ విద్వాంసులు
శ్రీ కమలాకర యోగీష్ షష్ఠిపూర్తిని పురస్కరించుకొని..
సత్కరిస్తున్న శిష్యప్రశిష్యులు...

Editor & Publisher : Ganakala, M.Venkatarao
30-1-29, Rangayyanaidu St, Kakinada - 1, Cell, 9441488721